17వ వసంతంలోకి
సూర్య
అనంతపురం | శ్రీ సత్యసాయి
ఆదివారం | 03 మార్చి 2024 | పేజీలు 10



# ఆశీర్వదించండి... అండగా ఉంటా...

## ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన కాలువ

### మెజారిటీ 50వేలకు తగ్గదు - కాలవ ధీమా

**రాయదుర్గం మేజర్ న్యూస్ :** రాయదుర్గం నియోజకవర్గంలో తాను 50వేల పైచిలుకు మెజారిటీతో గెలవబోతున్నానని, అలాగే పదేళ్లకు సరిపడా అభివృద్ధి ప్రణాళికను త్వరలోనే విడుదల చేస్తానని రాయదుర్గం టీడీపీ అభ్యర్థి కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం ఉదయం ఆయన డి హిరేహాల్ మండలం, మురుడి ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంజనేయ స్వామి దివ్యాశీస్సులతో వాల్మీకి మహర్షి వాత్సల్య పూరిత ఆశీస్సులు, కురుబల తొలి ఆశీస్సులతో లాంఛనంగా ఆయన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడారు. తాను 2024 -29 మధ్యకాలంలో బైరవాని తిప్ప ప్రాజెక్టు క్రిష్ణ జలాలతో కళకళలాడే విధంగా చేస్తానన్నారు. తుంగభద్ర ఎగువ కాలువ ఆధునీకరణ పనులను కూడా పూర్తి చేస్తానని స్పష్టం చేశారు. ఉంతకల్లు రిజర్వాయరు పనులను ప్రారంభించడంతో పాటు 2034 లోపు ప్రాజెక్టును పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. రాయదుర్గం నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు

మిగతా 3లో



# వైద్యుల నిర్లక్ష్యంతో నిండు గర్భిణీ మృతి



- ప్రైవేట్ ఆస్పత్రులకు ప్రాణం పోస్తున్న ప్రభుత్వ డాక్టర్లు
- ఆసుపత్రి నిర్లక్ష్యమే ప్రధాన కారణం
- ఆసుపత్రి ఎదుట బంధువుల ఆందోళన
- ప్రైవేటు ఆగడాలకు బలి అవ్వాల్సిందేనా అంటూ ప్రశ్న

**తాడిపత్రి మేజర్ న్యూస్:**
తాడిపత్రి ఆశా హాస్పిటల్ యాజమాన్యం మరియు డాక్టర్ల నిర్లక్ష్యానికి మహిళ మృతి వివరాల్లోకి వెళితే ఫిబ్రవరి 7వ తేదీన డెలివరీ కోసం సిజరింగ్ చేయించుకున్న సుమలత 29సం ఆపరేషన్ వికటించి శనివారం మరణించింది. భావోద్వేగానికి గురైన బంధువులు ఆశ హాస్పిటల్ ముందు రోడ్డుపైన బేటాయించి ధర్నాకు దిగారు. ఎల్లనూరు మండలం అచ్చుతాపురం గ్రామానికి చెందిన పుల్లయ్య తన కూతురైన సుమలతను పుట్లూరు మండలం కోమటికుంట్ల గ్రామా నివాసి బాలగంగయ్యకు ఇచ్చి 9 సంవత్సరాల క్రితం వివాహమైంది.

మిగతా 03 ▸▸

## ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీని

# డ్రైవ్ పెట్టి పూర్తి చేస్తాం

### జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:**
విజయవాడ సీఎస్ క్యాంపు కార్యాలయం నుంచి శనివారం రెవెన్యూ, రీసర్వే మూడవ దశ, ఇనామ్, అసైన్డ్ భూములు, హౌస్ సైట్స్ రిజిస్ట్రేషన్స్, పీ,ఆర్డీ, ఎన్ఆర్ఈజీఎ - కరువు మండలాల్లో వేజ్ జనరేషన్, తాగునీరు, పరిశ్రమల శాఖ - ఎంఎస్ఎంఈ క్లస్టర్ లకు భూ కేటాయింపు, ఆరోగ్యం, వైద్యం, కుటుంబ సంక్షేమం, జగనన్న ఆరోగ్య సురక్ష, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమం, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీని రెండు రోజుల్లోగా డ్రైవ్ పెట్టి పూర్తి చేస్తామని పేర్కొన్నారు. జిల్లాకు 5 లక్షల 11 వేల ఆరోగ్యశ్రీ కార్డులు రావాల్సి ఉండగా, 1.90 లక్షల కార్డులు ఈ వారంలో జిల్లాకు రావడం జరిగిందన్నారు. జిల్లాకు వచ్చిన ఆరోగ్యశ్రీ కార్డులను ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటుచేసి లబ్ధిదారులకు పంపిణీ చేస్తామన్నారు. జిల్లాలో 3.50 లక్షల ఆరోగ్యశ్రీ యాప్‌లు డౌన్లోడ్ పూర్తి కావడం



జరిగిందని, త్వరితగతిన మిగిలిన లబ్ధిదారుల మొబైల్ ఫోన్లలో ఆరోగ్యశ్రీ యాప్ డౌన్లోడ్ ని డ్రైవ్ మోడ్ లో చేపడతామన్నారు. జిల్లాలోని 450 రైతు భరోసా కేంద్రాల్లో కమోడిటీ మానిటరింగ్ యాప్ లో బయట

మిగతా 3లో



## పోలియో వ్యాధిని

# నిర్మూలించాలి

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :**
జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆదివారం జరగ బోవు పల్స్ పోలియో పై ప్రజలలో అవగాహన కల్పించడం కోసం శనివారం పట్టణం లోని ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీ నుండి సప్తగిరి సర్కిల్ వరకు "ర్యాలీ "నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ, అనంతపురం పట్టణ నగర మేయర్ వసీమ్, మాట్లాడుతూ. 05 సంవత్సరాలు లోపు పిల్ల లందరికి పోలియో చుక్కలు వేయించి పోలియో ను సమాజం నుండి పారతోలాలని చిన్న పిల్ల తల్లి దండ్రులు బాధ్యతగా తమ పిల్ల లకు పోలియో చుక్కలు వేయించాల ని కోరారు అలాగే డెప్యూటి మేయర్ షాహితీ స్రవంతి కోగటం విజయభాస్కరరెడ్డి జిల్లా పరిషత్ సీఈఓ నిధియా దేవి, మున్సిపల్ కమిషనర్ మేఘ స్వరూప్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి. ఇ బి దేవి ,ఐసీడియస్ పిడి శ్రీదేవి జిల్లా ఇమ్యూనిజషన్ అధికారి

మిగతా 02 ▸▸

- జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్‌తో కలసి వివిధ పోలీస్ సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించిన డి.ఐ.జి ఆర్ ఎన్ అమ్మిరెడ్డి

## పోలీసు సిబ్బంది కుటుంబాల

# సంక్షేమమే పరమావధి

### అనంతపురం రేంజ్ డి.ఐ.జి ఆర్.ఎన్.అమ్మిరెడ్డి



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :**
పోలీసు సిబ్బంది మరియు పోలీసు కుటుంబాల సంక్షేమమే పరమావధి అని అనంతపురం రేంజ్ డి.ఐ.జి ఆర్ ఎన్ అమ్మిరెడ్డి స్పష్టం చేశారు. విధులుపక్కాగా ఎలా చేయిస్తామో వారి సంక్షేమం కూడా చాలా ముఖ్యమన్నారు.

## 4న రా..

# కదలి రా సభ



### కదిరి నియోజక వర్గం నుంచి పార్టీ శ్రేణులు తరలిరండి

#### టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్

**కదిరి, మేజర్ న్యూస్ :**
తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహి స్తున్న రా కదలిరా సభను సత్యసాయి జిల్లా

04

పెనుగొండ నియోజకవర్గం కియో కార్ల కంపెనీ సమీపాన ఈ నెల 4న తేదీ ముగింపు సభ నిర్వహిస్తున్నట్లు కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కంది కుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కంది కుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ రా కదలిరా సభ కు నియోజకవర్గ వ్యాప్తం గా ఉన్న తెలుగుదేశం పార్టీ శ్రేణులు, సాని భూతి పరులు, ప్రజలు అందరూ తరలిరా వాలని పిలుపు నిచ్చారు. సభకు

మిగతా 3లో



## గిరిజన ప్రజల సమస్యలను

# పరిష్కరించాలి

### రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్య శంకర్ నాయక్

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లాలో గిరిజన తండాలలో నివసిస్తున్న ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నట్లు గుర్తించడం జరిగిందని, జిల్లా ప్రభుత్వ యంత్రాంగం తరఫున వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ కోరారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అరుణ్ బాబును కలిసి ప్రత్యేక సమావేశం ద్వారా గిరిజన సమస్యలను విన్నవించారు. ముదిగుబ్బ మండలం జొన్నల కొత్తపల్లి తండాలో రోడ్డు సమస్య ఉందని, రహదారి లేక గిరిజన ప్రాంత ప్రజలు చాలాకాలంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అమడగూరు మండలం పూలకుంటపల్లి పంచాయతీలోని దాదియా వారి పల్లి తండాకు చెందిన భూక్య వెంకటరమణ

మిగతా 2లో

## మున్సిపల్ పబ్లిక్ హెల్త్ ఔట్సోర్సింగ్ వర్కర్లకు జీతాల పెంపుదలను స్వాగతిస్తున్నాం

### మున్సిపల్ కార్మిక సంఘం జేఏసీ



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : మున్సిపల్ శాఖ మంత్రి ఆది మూలపు సురేష్ మున్సిపల్ పబ్లిక్ హెల్త్ ఔట్సోర్సింగ్ వర్కర్లకు జీతాల పెంపుదలను స్వాగతిస్తున్నామని మున్సిపల్ కార్మిక సంఘం జేఏసీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గుంతకల్లు మునిసిపల్ పారిశుద్ధ్య కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు వీరభద్రస్వామి మాట్లాడుతూ 21 డిమాండ్లతో 16రోజులు సమ్మె ఫలితంగా 7 డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించింది. 21 డిమాండ్ల లో 18 కి కుదించి, అందులో ఏడు డిమాండ్లను పరిష్కరించిందన్నారు. ఇంజనీరింగ్ వర్కర్స్ సంబంధించిన సమస్యలను అధ్యయనం చేయడానికి 10వ తేదీ వరకు గడువు తీసుకున్నారు వెంటనే పరిష్కారం చేయాలని, పర్మినెంట్ ఉద్యోగులకు సంబంధించిన లీవ్, ఎన్కాష్ మెంట్, 19కోట్ల వరకు బకాయిలు ఉన్నాయి వాటి వెంటనే పరిష్కరించాలన్నారు. స్కూల్లో పనిచేస్తున్న స్వీపర్ కూడా జీతాల సకాలంలో ఇవ్వాలని, క్లాప్ డ్రైవర్ల జీతాలు మునిసిపల్ అధికారులే చెల్లించాలని, అదేవిధంగా సరెండర్ లీవ్ లు జిపిఎఫ్ పెండింగ్లో ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరిస్తారని ఆశిస్తున్నామన్నారు.

## మాజీ ఎంపీపీ జయంతి సందర్భంగా అన్నదానం



యాడికి, మేజర్ న్యూస్ : యాడికి మండల టిడిపి మాజీ మండల అధ్యక్షులు బాలాజీ చంద్రశేఖర్ చౌదరి అలియాస్ బాబు 54వ జయంతిని టిడిపి నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా రాయల్ చెరువులోని లీలావతి వృద్ధాశ్రమంలో టిడిపి నాయకులు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పచ్చ నారాయణస్వామి, టిడిపి బీసీ కన్వీనర్ తిరుపురం నీలకంఠ, నరసింహులు, చౌదరి నారాయణ స్వామి, పెయింటర్ విజయ్ కృష్ణమూర్తి, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

## 5 సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని బెలుగుప్పలో ర్యాలీ



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా ఆదివారం ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని వైద్య సిబ్బంది, ఎంపీడీవో సుబ్బరాజు ఆధ్వర్యంలో విద్యార్థులచే బెలుగుప్ప గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం డాక్టర్ కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ మార్చి మూడు ఆదివారం ఉదయం నుంచి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని ప్రతిసారి రెండు చుక్కలు పోలియోపై నిరంతరం విజయం సాధిస్తామని మీ పిల్లలకు పోలియో నుంచి రక్షణ కల్పించుటకు ఏలాంటి తప్పులు చేయొద్దందని తల్లిదండ్రులకు సూచించారు. బెలుగుప్ప పిహెచ్సి పరిధిలో 3592మందికి శ్రీరంగాపురం పిహెచ్సి పరిధిలో 1112మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయించడం జరుగుతుందని మండల వ్యాప్తంగా మొత్తం 36కేంద్రంలో పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని అంతేకాక ఒక మొబైల్ టీమ్, మూడు రూట్ సూపర్వైజర్లు పర్యవేక్షణ అధికారులుగా ఉంటారని తెలిపారు. కావున మీ సమీప పోలియో కేంద్రంలో పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్బరాజు, డాక్టర్ కార్తీక్ రెడ్డి, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ రిషికేష్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన, టీడీపీ కూటమిని ఆదరించండి

### - జనసేన రాయలసీమ రీజనల్ ఉమెన్ కోఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: వచ్చే ఎన్నికల్లో జనసేన ,టీడీపీ కూటమిని ప్రజలు ఆదరించి గెలిపించాలని జనసేన రాయలసీమ రీజనల్ ఉమెన్ కోఆర్డినేటర్ పెండేలా శ్రీలత పిలుపునిచ్చారు. శనివారం ఆమె మహిళలతో మాటామంతి కార్యక్రమంలో భాగంగా 42వ రోజు అనంతపురం అర్బన్ నియోజకవర్గం లోని స్థానిక 50వ డివిజన్ ఇందిరా నగర్ లో పర్యటించి స్థానిక మహిళలతో మమేకమై డివిజన్ సమస్యలను తెలుసుకొని జనసేన టీడీపీ లకు ఓటు వేయాలని కోరారు. ఆమె మాట్లాడుతూ జగన్ రెడ్డి పరిపాలనలో అరాచకాలు అక్రమాలు పెరిగిపోయాయని రాష్ట్రంలో పెరుగుతున్న నేరాలు ఘోరాలు వల్ల విదేశీ పెట్టుబడులు రాష్ట్రానికి రాకా యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కరువయ్యాయి రాష్ట్ర తలసరి ఆదాయం తగ్గుతుందని అందువల్ల అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరగాలంటే రాక్షస వైకాపా ప్రభుత్వానికి చరమగీతం పాడి జనసేన టీడీపీ సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుందాం రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమం వైపు పయనించేలా చూద్దాం అని ఉమ్మడి మేనిఫెస్టోలో ముఖ్యమైన అంశాలను మహిళలకు వివరించారు. వీటితోపాటు స్థానిక డివిజన్ లో మురుగు కాలువల సమస్య మంచినీటి సమస్య దోమల బెడద ఎక్కువగా ఉందన్నారు.. ఈ కార్యక్రమంలో వీర మహిళలు జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రజల సమస్యలను పరిష్కరించాలి

మొదటి పేజీ తరువాయి

నాయక్ అనే వ్యక్తిని అదే గ్రామానికి చెందిన కొందరు కిడ్నాప్ చేసి అతి దారుణంగా కొట్టి హత్య చేసిన సంఘటన వలన గిరిజన ప్రజలు ఆందోళన చెందుతున్నారని, కర్ణాటక రాష్ట్రం బిల్లూరు సమీపంలో మల్లేపల్లి అటవీ ప్రాంతంలో మృతిచెందిన భూక్య వెంకటరమణ నాయక్ కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని, మృతుని కుమారునికి ఏదైనా ప్రభుత్వ ఉద్యోగం కల్పించి పేద కుటుంబాన్ని మానవతా దృక్పథంతో ఆదుకోవాలని కోరారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని అన్ని గిరిజన తండాలలో త్రాగునీటి వసతి, మౌలిక వసతుల కల్పన, జలజీవన్ మిషన్ పథకం ద్వారా సురక్షితమైన తాగునీటి కొరకు ఇంటింటికి కొళాయిలు ఏర్పాటు, ఎస్టి నిధుల ద్వారా తండాలలో ప్రభుత్వం ద్వారా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, అవసరమైన చోట్ల మంచినీటి బోర్లు,అంగన్వాడీ, పీహెచ్సి కేంద్రాలు,స్మశాన వాటికలు, పాఠశాలల ఏర్పాటు తదితర కనీస మౌలిక సదుపాయాలు కల్పించేందే విధంగా సత్వర చర్యలు చేపట్టి గిరిజన తాండాల అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరారు.

### గిరిజన సమస్యలను పరిష్కరిస్తాం... జిల్లా కలెక్టర్...

రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్య శంకర్ నాయక్ తెలిపిన సమస్యలపై కూల కూశంగా చర్చించిన జిల్లా కలెక్టర్ స్పందిస్తూ జిల్లా ప్రభుత్వ యంత్రాంగం ఆధ్వర్యంలో గిరిజన తండాలలో ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ముదిగుబ్బ మండలం జొన్నల కొత్తపల్లి తండాను తాను సందర్శించడం జరిగిందని తండాలో రోడ్డు నిర్మాణం చేపట్టాలని తండావాసులు తనను కోరడం జరిగిందని,ఈ విషయంలో అవసరమైన మేరకు చర్యలు చేపట్టి రోడ్డు నిర్మాణానికి తనవంతుగా కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇతర అంశాలపై ప్రత్యేక దృష్టిని సారించి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కొండయ్య, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి మోహన్ రామ్, ముదిగుబ్బ జడ్పిటిసి సేవే నాయక్, గిరిజన సంక్షేమ సంఘం నాయకులు మల్లికార్జున నాయక్, కృష్ణా నాయక్ ,సుధాకర్ నాయక్ ప్రసాద్ నాయక్ లు పాల్గొన్నారు.

## రాతిదూలం లాగుడు పోటీలను ప్రారంభించిన డా పత్తి హిమబిందు



గుంతకల్లు రూరల్ మేజర్ న్యూస్ : గుంతకల్లు మండలం వెంకటాంపల్లి గ్రామంలో శనివారం పెద్దకదిరప్ప స్వామి వారి కళ్యాణోత్సవం సందర్భంగా జరిగిన వృషభాలచే (అంతరాష్ట్ర) రాతిదూలం లాగుడు పోటీలలో అనంతపురం పార్లమెంట్ టీడీపీ డాక్టర్స్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా గుడి ధర్మకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున హిమబిందుకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నారాయణ, కదిరప్ప, మనోహర్, జానకమ్మ, తిప్పయ్య, తెలుగుదేశం, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీశైలం తరలి వెళ్లిన శివ భక్తులు



యాడికి, మేజర్ న్యూస్ : యాడికి మండల కేంద్రం లోని శివమాల ధరించిన వారు శనివారం 41 రోజు పూర్తి కావడంతో శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఇరుముడి కట్టుకొని వందమంది దాకా శ్రీశైలం తరలి వెళ్లారు. ఓం నమశివాయ అంటూ స్వామి స్మర్ణ చేసుకుంటూ బయలుదేరారు. ఇందుకు వైసీపీ మండల అధ్యక్షులు ఉమాదేవి, మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు శివమాల ధరించిన వారికి పండ్లు, బిస్కెట్లు, అల్పాహారం ఏర్పాటు చేశారు.

## నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న బండి కిష్టప్ప



రాయదుర్గం, మేజర్ న్యూస్ : వాల్మీకి కళ్యాణ మండపంలో పరిశీలిస్తున్న బండి క్రిష్టప్ప రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప పట్టణంలోని గ్యాస్ గోడౌన్ ప్రాంతంలో నూతన గృహప్రవేశం పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. శనివారం ఆయన మిత్రులు న్యాయవాది సూర్య జాన్సన్ నూతన గృహ ప్రవేశంకు హాజరై న్యాయవాది దంపతులకు అభినందనలు తెలిపారు. ఆయన మిత్రులు న్యాయవాది రఘు నాయక్, విశ్రాంతి ఉద్యోగి గొల్ల గోపాల్, చిరు వ్యాపారులు గాజుల భీమరాజులు, గొల్ల రాము లతో కలిసి స్వామి వారికి పూజలు చేసి భక్తులు చెల్లించుకుని స్వామి వారి ఆశీర్వాదం అందుకున్నారు. ఈ నేపధ్యంలో న్యాయవాది దంపతులు వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులను సన్మానించారు. అనంతరం పట్టణంలోని కోట ప్రాంతంలో మారెమ్మ దేవాలయం వద్ద నిర్మాణంలో ఉన్న వాల్మీకి కళ్యాణ మండపం పునరుద్దాన పనులను పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న వివిధ రకాల పనుల వివరాలను మేస్త్రీలను విచారించి తెలుసుకొని పనులను సకాలంలో పూర్తిచేయాలని భవన నిర్మాణ కార్మికులకు ఆయన సూచించారు.

## కార్యకర్తలకు ఆర్థిక సాయం అందజేసిన యువ నాయకులు ధర్మ తేజగౌడ్



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు ఆర్ జితేంద్ర గౌడ్ క్యాంప్ కార్యాలయం నందు ఆయన కుమారుడు యువ నాయకులు ఆర్ ధర్మ తేజ గౌడ్ పామిడి మండలంలోని రామగిరి చెందిన టీడీపీ కార్యకర్త వడ్డే సురేష్ మరియు జీ కొట్టాల గ్రామానికి టీడీపీ కార్యకర్త శివ నంద ప్రమాదవశాస్తూ మరణించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులకు ధర్మతేజ గౌడ్ క్యాంప్ కార్యాలయం నందు ఒక్కొక్కరికి 15వేలు రూపాయలు చొప్పున 30వేలు అందజేసి అధికారం చేపట్టిన వెంటనే అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆనంద్ బాబు, మల్లేష్ రెడ్డి, పల్లె శ్రీనివాసులు, వెంకటేష్, రాజేష్ నాయక్, దాసు, ఫజులు, బండి లక్ష్మి దేవి, సుంకిరెడ్డి, సుదర్శన్ బాబు, మహంద్, కదిరప్ప, చంద్రశేఖర్, రామలింగారెడ్డి, సాదిక్ వలి, నరేష్ గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి ట్యాంకులను ప్రారంభించిన వైసీపీ నాయకులు



యాడికి, మేజర్ న్యూస్ : యాడికి మండల పరిధిలోని చింతలాయపల్లి గ్రామంలో శనివారం యాడికి వైసిపి మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో ఐదు వాటర్ త్రాగునీటి ట్యాంకులను శనివారం ప్రారంభించారు. గ్రామంలో తాగునీటి ఎద్దడి అధికంగా ఉందని గ్రామస్తులు వైసీపీ నాయకులు తీసుకెళ్లడంతో స్పందించిన బొంబాయి రమేష్ నాయుడు స్పందించి తాగునీటి ట్యాంకులు ఏర్పాటుచేసి నీటి సమస్య లేకుండా చేశారు. శనివారం ట్యాంకులు వద్ద పూజలు నిర్వహించి త్రాగునీటిలో వదిలారు. గ్రామంలోని మహిళలు, ప్రజలు బొంబాయి రమేష్ నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్ రెడ్డి, చాందు, గంగరాజు, మల్లికార్జునరెడ్డి, అవుకు రాజు రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## పోలియో వ్యాధిని నిర్మూలించాలి

మొదటి పేజీ తరువాయి



యుగంధర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 3/3/2024 ఆదివారం 32 మండలాల్లో ,6 మునిసిపాలిటీల్లో మొత్తం 1785 బూత్ లలో పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని తెలిపారు .ఈ పల్స్ పోలియో ర్యాలీలో డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్ ,ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుజాత ,మలేరియా ఆఫీసర్ ఓబులు ,మెడికల్ ఆఫీసర్ గంగాధర్ రెడ్డి, ఆర్డిటి హెల్త్ డైరెక్టర్ సిద్దప్ప , డాక్టర్స్ అసోసియేషన్ నుండి డా .కొండయ్య ,డెమో ఉమా పతి ,డిప్యూటీ డెమో త్యాగరాజు,డిప్యూటీ హెల్త్ ఆఫీసర్ గంగాధర్ ,సూపర్ వైజర్ రాజు మరియు అర్బన్ సెంటర్స్ డాక్టర్స్ , వారి సిబ్బంది ,నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైద్యుల నిర్లక్ష్యంతో నిండు గర్భిణి మృతి

మొదటి పేజీ తరువాయి



సుమలత రెండో కానుపు తండ్రి అయిన పుల్లన్న తాడిపత్రి ఆశ హాస్పిటల్‌లో చూపించగా హాస్పిటల్ సిబ్బంది ఫిబ్రవరి 7 తారీఖు వస్తే సిజరింగ్ చేస్తామని చెప్పడంతో సుమలతను డాక్టర్లు సూచన మేరకు ఫిబ్రవరి 7 తారీఖున ఉదయం 10:30 గంటలకి తాడిపత్రి ఆశా హాస్పిటల్ లో అడ్మిట్ చేశారు. ఆరోగ్యశ్రీ కార్డు ను అనుసరించి తన కూతురికి చికిత్స చేయమని ఆశ హాస్పిటల్ సిబ్బందిని కోరాడు. దీనికి ఆశ హాస్పిటల్ సిబ్బంది ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆరోగ్యశ్రీ కింద చేయాలంటే లేట్ అవుతుంది అని పెద్దప్రాణానికి ప్రమాదం కావున వెంటనే సిజరింగ్ చెయ్యాలి ఇందుకు వేల రూపాయలు ఖర్చు అవుతుందని తండ్రి పుల్లయ్యను భయభ్రాంతులకు గురి చేశారని తెలిపారు. ఏం చేయాలో దిక్కు తేలిక భయంతో తన బంధువులను కాళ్ళ వేళ్ళ పట్టుకొని డబ్బులు వేలు రూపాయల ఆశ హాస్పిటల్ యాజమాన్యానికి కట్టాడు. ప్రైవేట్ ఆస్పత్రులకు ప్రాణం పోసే ప్రభుత్వ డాక్టర్లైన మత్తు ఇంజక్షన్ ఇచ్చే డాక్టర్ మధులత మరియు సర్జన్స్ రామలక్ష్మి వచ్చి సుమలతకు నిర్లక్ష్య వైద్యంతో మత్తు ఇంజక్షన్ ఇచ్చి సిజరింగ్ చేసి అబ్జర్వేషన్ లో ఉంచుకోకుండా డాక్టర్లు వెళ్లిపోవడంతో తీవ్ర అస్వస్థతకు గురై సుమలత కోమాలోకి వెళ్ళిపోయింది. ఈ విషయాన్ని ఆశ ఆస్పటల్ యాజమాన్యం వారు దాచిపెట్టి అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ ప్రభుత్వ డాక్టర్లు ఎక్కువ బీపీ ఉన్నప్పుడు ఈమెకు మత్తు ఇంజక్షన్ ఇచ్చి సిజరింగ్ చేయడంతో కోమాలోకి వెళ్ళిపోయింది తక్షణమే బెంగళూరు తీసుకువెళ్లాలని చెప్పడంతో భయంతో సుమలతను బెంగళూరు తీసుకువెళ్లారు. అక్కడ డాక్టర్లు తొమ్మిది రోజులు అబ్జర్వేషన్ లో పెట్టుకొని దాదాపు 5 లక్షలు ఖర్చయినా కూడా ఎటువంటి స్పర్శ రాకపోవడంతో మళ్లీ తిరుపతికి రాగా ఇక్కడ కూడా దాదాపు 2రెండు లక్షల రూపాయలు ఖర్చు చేసుకున్న కూడా ఫలితం లేకపోయింది. అక్కడ నుంచి భర్త, బంధువులు కడప రిమ్స్ హాస్పిటల్ కి తీసుకురాగా అక్కడ చికిత్స పొందుతూ శనివారం మరణించింది. తండ్రి పుల్లయ్య తన కూతురి ని బ్రతికించడానికి చేసిన ప్రయత్నం ఫలించలేకపోయింది. సుమలత మరణాన్ని చూసి తండ్రి, భర్త,బంధువులు దిగ్భాంతికి లోనై శోకసంద్రంలో మునిగిపోయారు. ఈ విషయంపై బంధువులు, ప్రజా సంఘాల నాయకులు సుమలత మృతదేహం తో ఆశ హాస్పిటల్ ముందు సుమలత కుటుంబానికి న్యాయం చేయాలని ధర్నాకు దిగారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు.

## రిజిస్ట్రేషన్ ఇళ్ల పత్రాలను అందించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి మండలంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి శనివారం పర్యటించారు. ఆటో నగర్ సమీపంలో పాలిటెక్నిక్ కళాశాల వద్ద దాదాపు నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా ఇళ్ల పట్టాలు రిజిస్ట్రేషన్ చేయించి లబ్ధిదారులకు అందించామన్నారు. 1000 మంది లబ్ధిదారుల్లో 836మందికి అందించామన్నారు. తాడిపత్రి ప్రాంతంలో పెద్ద ఎత్తున స్థలాలు ఇచ్చి ఇల్లు కట్టించి ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు.

# పట్టణంలో అభివృద్ధి పనులకు మహర్దశ

### 8వ వార్డులో రూ.5లక్షల నిధులతో సిమెంటు రోడ్డు నిర్మాణ పనులు

### భూమి పూజలు నిర్వహించి పనులు ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలో అభివృద్ధి పనులకు మహర్దశ పట్టుకుందని, ప్రజల సౌకర్యార్థం మౌలిక వసతుల కల్పనలో భాగంగా సిమెంటు రహదారులు, మురుగు కాలువల నిర్మాణానికి ప్రత్యేక చొరవ చూపుతున్నట్లు మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. పంచాయతీ పరిధిలోని ఎనిమిదవ వార్డు భజన మందిరం వద్ద రూ.5లక్షల ఎఫ్ఎఫ్‌సి నిధులతో మంజూరైన సిమెంట్ రోడ్డు ఏర్పాటుకు శనివారం మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర్ రెడ్డి భూమి పూజలు నిర్వహించి నిర్మాణ పనులు ప్రారంభించారు. ఉరవకొండ సర్పంచ్ మీనుగ లలిత, ఉప సర్పంచ్ వన్నప్ప, ఎంపీపీ వెలిగొండ నరసింహులు తో కలిసి విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి పనులకు పెద్దపీట వేసినట్లు కొనియాడారు. గ్రామాలతో పాటు పట్టణ ప్రాంతాల్లో సిమెంటు రహదారులు, మురుగునీటి కాలువలు ఏర్పాటుకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు గుర్తు చేశారు. ఇప్పటికే పట్టణంలో అవసరం ఉన్న ప్రతి చోట సిమెంట్ రోడ్లు, మురుగు కాలువలు, సిస్టం ట్యాంక్ ఏర్పాటుకు కృషి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చందా చంద్రమ్మ, పార్టీ పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు బసవరాజ్, వేమన్న, పార్టీ సమన్వయకర్త మూలగిరి పల్లి ఓబన్న, కురుబ ప్రకాష్, చిన్న బీమా, ఎంపీటీసీ వన్నూరు సాబ్, చెంగల మహేష్, నిమ్మల వెంకటరమణ, అంగడాల అంజి, వడ్డే ఆంజనేయులు, ఆటో శీనా, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి... అండగా ఉంటా...

మొదటి పేజీ తరువాయి

సాగు నీరందించే బృహత్తర కార్యక్రమాన్ని 2024-29 మధ్యకాలంలో 80శాతం పూర్తి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఆవులదట్ల, మాల్యం బ్రాంచ్ కాలువల పనులన్నీ చంద్రబాబు నాయుడి ఆశీర్వాదంతో పూర్తి చేయడానికి బలంగా కృషి సల్పుతానని ప్రజానీకానికి స్పష్టత ఇచ్చారు. గుమ్మగట్ట మండలం, గోనబావిలో అర్థంతరంగా ఆగిపోయిన బాలికల బీసీ ఆశ్రమ పాఠశాల భవనాలను పూర్తి చేస్తానన్నారు. అలాగే డీ. హిరేహాల్ మండల కేంద్రంలో బాలికల ఆశ్రమ పాఠశాలకు సొంత భవనాన్ని నిర్మిస్తానని తెలిపారు. ఈ మండలంలో స్టీల్ పరిశ్రమను ఏర్పాటు చేయడానికి ప్రత్యేక జోన్ ను రూపొందిస్తానన్నారు. అత్యంత వెనుకబడిన గుమ్మఘట్ట మండలాన్ని పచ్చని పైర్లతో కళకళలాడే విధంగా చేస్తానన్నారు. రాయదుర్గం రూరల్ మండలంలో ఆవులదట్ల బ్రాంచ్ కెనాల్ ద్వారా గ్రామాలన్నీ సస్యశ్యామలమవుతాయన్నారు. మాల్యం బ్రాంచ్ కెనాల్ ద్వారా కనేకల్లు మండలంలో అదనపు ఆయకట్టు సాగులోకి వస్తుందన్నారు. రాయదుర్గం పట్టణంలో గార్మెంట్స్



రంగాన్ని అభివృద్ధి చేయడానికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తానని కాలవ శ్రీనివాసులు స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాండల కన్వీనర్లు హనుమంత రెడ్డి, కురుబ హనుమంతు, బలరామి రెడ్డి,పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు నాగల్లి రాజు, ఎంపీటీసీలు గంగాధర, మొండి మల్లికార్జున, వెంకట్ రెడ్డి, టంకశాల హనుమంతు, సుదర్శన్, కేశవరెడ్డి, కాలవ సన్నన్న, నాగార్జున, కేశప్ప, నారాయణస్వామి, లాయర్ రామకృష్ణ, వెంకటేష్, తిప్పేస్వామి, శ్రీరాములు, రామాంజనేయులు, బసవరాజు, వన్నురు స్వామి, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీకాంత్, చన్నవీర, పరమేష్, గోవిందు, తయప్ప, బసప్ప, దురుగాప్ప, మంజు, మహేష్, గులెప్పా, నరసింహ, రాము, పరందం, శంకర్ గోపాల్, భీమలింగ పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన వైసీపీ సమన్వయకర్త మెట్టు



**కనేకల్, మేజర్ న్యూస్ :** కణేకల్ మండలం సొల్లాపురం గ్రామం రైతు సంఘం అధ్యక్షుడు జై చంద్ర రెడ్డి భార్య శారదమ్మ స్వర్గస్తులయ్యారు. శనివారం విషయం తెలుసుకొన్న మాజీ ఏపీఐఐసీ చైర్మన్, వైసిపి రాయదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను రైతు సంఘం మండల అధ్యక్షుడు జై చంద్రారెడ్డిని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో రూరల్ బ్యాంక్ అధ్యక్షులు హనుమాపురం పైనేటి తిమ్మప్ప చౌదరి, వైసిపి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఉపేందర్, కాంట్రాక్టర్ జయరామిరెడ్డి, మాజీ ఎంపీపీ ఆలేరు రాజగోపాల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజారెడ్డికి నివాళులర్పించిన వైసిపి నాయకులు

**యాడికి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కత్తి నాంపల్లి గ్రామానికి చెందిన రాజారెడ్డి వైసీపీ కార్యకర్త శనివారం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసు కున్న వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, కాసా చంద్రమోహన్, వైసీపీ కార్యకర్తలు రాజారెడ్డి మృతి తీరనిలోటని పూలమాలవేసి నివాళులర్పించారు.

## గుండ్లపల్లి గ్రామంలో టిడిపిలోకి 13 మంది చేరిక



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిది లోని గుండ్లపల్లి గ్రామం లో శనివారం వైసీపీ నుంచి టిడిపి లోకి 13 మంది టిడిపి ఎమ్మెల్యే కేశవ్ తనయుడు విక్రమ్ సింహ ఆధ్వర్యంలో పార్టీలోకి చేరడం జరిగింది. పార్టీలోకిచేరిన వారికి పయ్యావుల విక్రమ సింహ కండువాలు వేసి టిడిపి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారు వన్నూరప్ప, సుధాకర్, ఆంజనేయులు, హనుమంతప్ప, ఓబులేసు, కిష్టప్ప, రుద్రయ్య, రమేష్, రామాంజనేయులు, ఆదినారాయణ, చిన్న గంగన్న, వెంకట్ రెడ్డి, లేపాక్షి, మహాదేవ వీరందరూ పార్టీలోకి చేరారు. పార్టీలోకి చేరిన వారు మాట్లాడుతూ ఉరవకొండ టిడిపి ఎమ్మెల్యే కేశవ్ గా, ముఖ్యమంత్రిగా చంద్రబాబుని గెలిపించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 4న రా.. కదలి రా సభ

మొదటి పేజీ తరువాయి

తరలివల్లే కార్య క్రమానికి సంబంధించి పూర్తి స్థాయి ఏర్పాట్లు చేపడు తున్నట్లు పేర్కొన్నారు. నియోజకవ ర్గంలోని మండలాల కన్వీనర్లు, క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జి లు, బూత్ కన్వీనర్లు చెప్తున్నా మని ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సభ అని ఎన్నికలకు ముందు చేపడుతున్న సభా అని, ప్రజలలో కూడా చైతన్యం ఉందని, మార్పు కోరుకుంటు న్నారని, ప్రజలు కూడా తెలుగుదేశం పార్టీకి అధికారం ఇవ్వాలని కోరుకుంటున్నారని మనం కూడా ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని తెలిపారు. దీనిని పూర్తి స్థాయిలో ప్రతిష్టా త్మకంగా నిర్వహించు కుందామన్నారు. అందు లో భాగంగానే కదిరి నియోజకవర్గ పాత్ర కూడా పెద్ద ఎత్తున ఉండాలని తెలియజేశారు. టిడిపి నాయకులు పవన్ కుమార్ రెడ్డి, మేడా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీని డ్రైవ్ పెట్టి పూర్తి చేస్తాం

మొదటి పేజీ తరువాయి

మార్కెట్లో పంటల ధరలు ఏ విధంగా ఉన్నాయనే వివరాలు ప్రతిరోజు అప్లోడ్ చేయించడం జరుగుతుందన్నారు. జిల్లాలో హౌస్ సైట్స్ రిజిస్ట్రేషన్స్ ప్రక్రియను చేపడుతున్నామని, మ్యాపింగ్ చేపట్టగా, వేగంగా డిమ్యాప్ ప్రక్రియను చేస్తున్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఎంహెచ్ఓ డా. ఈబి.దేవి, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, మార్కెటింగ్ ఎడి చౌదరి, డ్వామా పిడి వేణుగోపాల్ రెడ్డి, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ నాగభూషణం, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, డిఐఓ యుగంధర్, ఎఫ్డిపి నోడల్ అధికారి డా.సుజాత, మలేరియా అధికారి ఓబులు, డిపిఎంఓ డా.రవిశంకర్, టిబి, లెప్రసి అధికారి అనుపమ జేమ్స్, ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డా.నారాయణ స్వామి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీలందరూ ఐక్యంకండి





**అనంతపురం, మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బీసీల కోసం ప్రత్యేకంగా బీసీ డిక్లరేషన్ ఐదవ తేదిన చేస్తున్నందున రాష్ట్రంలో ఉన్న బీసీలందరూ కలిసికట్టుగా మంగళగిరిలో ఉన్నటువంటి నాగార్జున యూనివర్సిటీ నందు సభ జరుగునున్నది. ఈ సభకు ప్రతి ఒక్కరూ రావాలని మాజీ ఎస్పీ వలి, మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్ పీరా విలేకరులు సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రజలను ఏమాత్రం పట్టించుకోకుండా పేరుకు మాత్రం బీసీలకు పెద్దపీట వేస్తానని చెప్పి బీసీలను అణగదొక్కే కార్యక్రమం చేపట్టారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాత్రం అధికారంలోకి వస్తే బీసీ డిక్లరేషన్ చేస్తున్నందున ప్రతి ఒక్కరూ రావాలని పిలుపునిచ్చారు.

## క్యాన్సర్ బాధిత మహిళలకు ఆర్థిక చేయూత



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని 11వ వార్డుకు చెందిన పూజారి జయలక్ష్మి క్యాన్సర్ వ్యాధి సోకి ఆపరేషన్ చేయించుకుని జీవనం గడవక ఆర్థిక ఇబ్బందులు ఎదురవడంతో స్పందించిన ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, ఆయన సోదరులు పయ్యావుల శ్రీనివాసులు తమ వంతు ఆర్థిక చేయూత అందించినట్లు మాజీ వైస్ ఎంపీపీ పెద్దకోట్ల రాజేష్, బూత్ కన్వీనర్ శంకర సుదర్శన్ తెలిపారు. శనివారం బాధిత మహిళ పూజారి జయలక్ష్మి స్వగృహానికి వెళ్లి తెదేపా ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించినట్లు నాయకులు తెలిపారు. నిత్యావసర సరుకులతో పాటు రూ.5వేల నగదు సాయాన్ని అందజేసినట్లు చెప్పారు. ఆపరేషన్ చేయించుకున్న బాధిత మహిళ పడుతున్న ఇబ్బందులను గుర్తించి వారి పరిస్థితిని పయ్యావుల సోదరుల దృష్టికి తీసుకెళ్లినట్లు పెద్దకోట్ల రాజేష్, శంకర్ సుదర్శన్ తెలిపారు. పయ్యావుల సోదరుల సహకారంతో బాధితురాలికి తమ వంతు ఆర్థిక సహకారం అంద చేసినట్లు, భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా బాధితురాలు జయలక్ష్మి కుటుంబానికి తెదేపా తరుపున అండగా ఉంటామని వారు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు పల్లా నరసింహులు, బీరే శేఖర్, ప్రతాప్, నిమ్మల ప్రసాద్, ప్రభాకర్, శివ, వడ్డేలాలు స్వామి, నారాయణ, వడ్డే శివ తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీలో ముగ్గురు సీనియర్ అసిస్టెంట్లకు పదోన్నతులు



**అనంతపురం కార్పొరేషన్, మేజర్ న్యూస్:** జిల్లా ప్రజా పరిషత్ పరిధిలో పనిచేస్తు న్న ముగ్గురు సీనియర్ అసిస్టెంట్ లకు పరిపాలనాధికారులుగా పదోన్నతులు కల్పించారు. శనివారం జడ్పీ కార్యాల యంలో పదోన్నతుల ఉత్తర్వులను టి.రమాదేవి-యం.పి.పి తాడిమర్రి, యస్. షబ్బీర్ నియాజ్ -జడ్.పి అనంతపుర ము మరియు పి. శ్రీనివాసులు - యం.పి.పి వజ్రకరూర్ లకు జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ అందజేశారు. ఈ సందర్భంగా గిరిజమ్మ మాట్లాడుతూ పదోన్నతి పొందిన ఉద్యోగులు జిల్లా ప్రజా పరిషత్ కు మంచి పేరు తీసుకువచ్చేలా మరింత భాద్యతగా ప్రజలకు సేవలు అందించాలని దిశా నిర్దేశం చేశారు. అనంతరం పదోన్నతి పొందిన ఉద్యోగులు చైర్మన్ కు దుస్సా శాలువా తో సత్కరంచి, పుష్పగుచ్ఛాన్ని అందించి వారి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారిణి లలితా బాయి, ఎస్టాబ్లిష్మెంట్ సెక్షన్ సిబ్బంది మరియు పదోన్నతి పొందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

## నేత్రదానం అభినందనీయం మున్సిపల్ కమిషనర్ మేఘ స్వరూప్



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నేత్రదానం చేయడం ఎంతో పుణ్యకార్యం అని మర ణాంతరం కూడా మన నేత్రాలు ఇంకో ఇద్దరికీ ఉపయోగ పడతా యని మున్సిపల్ కమిషనర్ మేఘ స్వరూప్ అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎల్.వి ప్రసాద్ ఆసుపత్రి కి నేత్రదానం చేసిన అనంతపురమ్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని ఏ.ధనలక్ష్మి మరియు టి.రాజ్యలక్ష్మి వారి కుటుంబ సభ్యులకు ఆయన ప్రశంస పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేత్రదానం చేయడం ద్వార మరణాంతరం మృతుని నేత్రాలు ఈ లోకాన్ని చూస్తాయని అంతే కాకుండా ఇద్దరు అందులకు చూపును ఇవ్వడం ద్వార రెండు కుటుంబాలలో వెలుగు నింపిన వారవుతారని కావున ప్రతి ఒక్కరు నేత్రదానానికి ముందుకు రావాలని ఆయన కోరారు. ఇంటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న సాయి ట్రస్ట్ ను ఆయన అభినందించారు.సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో దాదాపు 10 సం.రాలుగా 746 మంది నేత్రదానం చేసారని మరణాంతరం నేత్రదానం చేయదలచిన వారు సాయి ట్రస్ట్ అద్యక్షుడు డా.విజయసాయి కుమార్ 8712345520 నందు సంప్రదించగలరు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు ఇళ్ళ పట్టాల పంపిణీ

**డి హిరేహాల్, మేజర్ న్యూస్ :** రాయదుర్గం నియోజకవర్గం వైసిపి సమన్వయ కర్త మెట్టు గోవింద రెడ్డి ఆదేశాల మేరకు పేదలకు మండల వైసిపి కన్వీనర్ ఎం. వన్నూరస్వామి మండల కేంద్రము నందు గ్రామ సర్పంచ్ లక్ష్మి అధ్యక్షతన పేద ప్రజలకు ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాట్లాడుతూ జగన్ సొంత ఇల్లు లేని నిరుపేదల కష్టాలను పాదయాత్రలో కళ్లారా చూశారు కారణంగానే ఇంత పెద్ద ఎత్తున ఇళ్ల పట్టాల పంపిణీకి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. పేదల సొంతింటి కలను నెరవేర్చడం కోసం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు. ఇళ్ల పట్టాల పంపిణీ వాయిదా పడ్డానికి రాజకీయ దురుద్దేశాలు కారణమని పేదలకు మేలు జరుగుతుంటే పసుపు పార్టీ నాయకుల ముఖాలు ఎరుపు రంగుకు మారుతున్నాయి అంటూ వివరించారు. ఇంటి స్థలం ఇవ్వడమే కాదు ఇల్లు కూడా కట్టించి ఇస్తామని కాలనీలో అన్ని మౌలిక వసతులు కల్పిస్తామని కొత్తగా గ్రామాలలో వైయస్సార్ జగనన్న కాలనీలు రాబోతున్నాయని, అద్భుతంగా గ్రామాల్లో పేదల సొంతింటి కల నెరవేరుస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు ఎర్రిస్వామి, సుజి మహేష్, వైస్ సర్పంచ్ కరిడి మల్లికార్జున, వైసిపి మైనారిటీ నాయకుడు రహంతుల్ల, సింగాడి జగదీశ్, గొల్ల సురేష్, తొండే వెంకటేశ్, శివారెడ్డి, లోకేష్, సింగాడి మంజు, శంకరప్ప, ఖాసింపిర, తిమ్మ రెడ్డి, గ్రామ సచివాలయం సిబ్బంది రమణ, అంజనేయ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు సిబ్బంది కుటుంబాల సంక్షేమమే పరమావధి




మొదటి పేజీ తరువాయి

పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు బాగుంటేనే పోలీసు వ్యవస్థ బాగుంటుందని అభిప్రాయపడ్డారు. అనంతపురం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ సంకల్పంతో పోలీసు సంక్షేమంలో భాగంగా నూతనంగా నిర్మించిన మరియు పునరుద్ధరించిన వివిధ సంక్షేమ కార్యక్రమాలను జిల్లా ఎస్పీతో కలిసి డి.ఐ.జి ప్రారంభించారు. ఇండోర్ స్టేడియం పునరుద్ధరణలో భాగంగా స్టేడియం పైభాగంలో సిమెంట్ రేకులు తొలగించి ఇనుప రేకులు, పెయింటింగ్, లైటింగ్ మరియు ప్రాంగణమంతా సిమెంట్ ఫ్లోరింగ్ పనులు కొత్తగా చేపట్టి పూర్తి చేశారు. పునరుద్ధరించిన ఇండోర్ స్టేడియంను ఎస్పీతో కలసి డి.ఐ.జి ఓపెన్ చేశారు. అదేవిధంగా పోలీస్ యూనిట్ ఆసుపత్రి పునరుద్ధరణ పనులలో భాగంగా నూతన ట్రెడ్ మిల్ మిషన్, 20 నూతన బెడ్స్, పురుషులకు మరియు మహిళలకు ప్రత్యేక బెడ్స్ కల్గిన ఏ.సీ వార్డు, లివర్, కిడ్నీ ఫంక్షనింగ్ టెస్టులు, జాండీస్, హిమోగ్లోబిన్, షుగర్ పరీక్షలు నిర్వహించే పరికరాలు నూతనంగా ఏర్పాటు చేశారు. రెన్నోవేషన్ చేసిన పోలీస్ యూనిట్ ఆసుపత్రిని ప్రారంభించారు. అంతేకాకుండా... జిల్లా పోలీస్ ట్రాన్సుపోర్ట్ విభాగం ప్రాంగణంలో కొత్తగా నిర్మించిన ఎం.టి ల్యూబ్రికేషన్స్ స్టోర్స్ భవనాన్ని ఓపెన్ చేశారు. ఈకార్యక్రమాలలో అదనపు ఎస్పీ ఆర్ విజయభాస్కర్ రెడ్డి, జి.రామకృష్ణ, ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఎస్ లక్ష్మినారాయణరెడ్డి, డీఎస్పీలు జి.వీరరాఘవరెడ్డి, బి.వి.శివా రెడ్డి, జి.మునిరాజ (ఏ.ఆర్), ఎస్బీ సి.ఐ జాకీర్ హుస్సేన్, పీసీఆర్ సి.ఐ దేవానంద్, ఆర్ ఐ లు కె.రాముడు, కె.హరికృష్ణ, పోలీస్ డాక్టర్ వెంకటేశ్వర్లు, లీగల్ అడ్వైజర్ విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్, జాఫర్, సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, శ్రీనివాసుల నాయుడు, తేజ్ పాల్, ఆర్ ఎస్ ఐ లు రమేష్ నాయక్, స్వామినాయక్, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

## దుర్గం అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యేగా నన్ను గెలిపించండి : మెట్టు గోవిందరెడ్డి



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** రాయదుర్గం నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యేగా నన్ను గెలిపించాలని పట్టణ ప్రజలకు మెట్టు గోవిందరెడ్డి విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని ఇంటింటి ప్రచారం భాగంగా 28, 29, 30వ వార్డులో కార్యకర్తలతో కలిసి విస్తృత ప్రచారం చేశారు. అనంతరం మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గత ఎన్నికల్లో చెప్పిన హామీలను 99% నెరవేర్చారని, అదేవిధంగా త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో మరొకసారి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావాలని, ప్రజలందరూ వైయస్సార్ కాంగ్రెస్ ప్రభు త్వానికి ఓటు వేసి, రాయదుర్గం అభివృద్ధికి తోడ్పడాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. దుర్గం అభివృద్ధికు శక్తి వంచన లేకుండా ఆహోర్నిశలు శ్రమించి నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడుతానని, నన్ను ఎమ్మెల్యేగా గెలిపించి, రాయదుర్గం అభివృద్ధికి ప్రజలందరూ తోడ్పడాలని ఆయన అన్నారు. నియోజకవర్గంలో అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను తీర్చడానికి అవకాశం కల్పించాలని ప్రజలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు విభాగ ప్రధాన కార్యదర్శి గౌని ఉపేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ పోరాళ్ల శిల్ప, మున్సిపల్ వైస్ చైర్మన్ వలి భాష, తట్టే మంజునాథ్, గౌని లావణ్య, శ్రీలక్ష్మి, వై తోట సంజీవ, అయినాపురం మంజునాథ్, గోరంట్ల సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గుండ్లపల్లి గ్రామంలో టిడిపి ఎమ్మెల్యే కేశవ్ తనయుడు విక్రమసింహ ప్రచారం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గుండ్లపల్లి గ్రామంలో శనివారం సాయంత్రం బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఉరవకొండ టిడిపి ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ తనయుడు విక్రమ్ సింహ పాల్గొని



కార్యక్రమం నిర్వహించారు. ముందుగా తెలుగుదేశం మండల నాయకులు, కార్యకర్తలు పూలమాలతో విక్రమసింహను ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అంబేద్కర్ సర్కిల్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం విక్రమసింహ మండల నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. సూపర్ సిక్స్ పథకాల (తల్లికి వందనం పేరుతో చదువుకునే పిల్లలు ఒక్కొక్కరికి రూ.15000వేలు, ఆడబిడ్డ నిధి నుంచి 18సంవత్సరాలు నిండిన ప్రతి స్త్రీకి నెలకి రూ.1500లు దీపం పేరుతో ప్రతి ఇంటికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల కలిగే లబ్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమం కోసం తెదేపాను గెలిపించండి : ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ నియంతృత్వ, అరాచక పాలన సాగిస్తున్నారని, రానున్న ఎన్నికల లో తెదేపా జనసేన కూటమి అధికారంలోకి వస్తేనే రైతులు, మహిళలు, నిరుద్యోగ యువత జీవితాలు మెరుగుపడతాయని ఉరవకొండ శాసనసభ్యులు పయ్యావుల కేశవ్ అన్నారు. మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలో శనివారం ఎమ్మెల్యే కేశవ్ తెదేపా జనసేన పార్టీ శ్రేణులతో కలిసి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటిని సందర్శించి తెదేపా జనసేన కూటమి ఆధ్వర్యంలో అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి జగన్ నవరత్నాల పేరుతో పేదలకు రూ.10లు అందించి, వంద దోచేస్తున్నారని గుర్తు చేశారు. నిబంధనల పేరుతో లబ్ధిదారులను తగ్గించి పథకాలకు తూట్లు పొడుస్తున్నట్లు విమర్శించారు. తీవ్ర వర్షాభావంతో పంట దిగుబడులను కోల్పోయిన రైతులను ముఖ్యమంత్రి జగన్ ఆదుకున్న పాపాన పోలేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెదేపా జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సూర్య దేవాలయంలో బియ్యం వేలం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బూదగవి సూర్యనారాయణ స్వామి ఆలయంలో రథసప్తమిని పురస్కరించుకొని భక్తాదులు స్వామికి కానుకగా సమర్పించిన బియ్యానికి శనివారం వేలం నిర్వహించినట్లు సమూహ ఆలయ కార్యనిర్వా హణాధికారి అంగదాల కృష్ణయ్య తెలిపారు. పెన్నహోబిలం ఆలయ అధికారి కె. విజయ్ కుమార్ పర్యవేక్షణలో వేలం నిర్వహించగా, రూ 2 వేలు డిపాజిట్ చెల్లించి తొమ్మిది మంది వేలంలో పాల్గొన్నట్లు చెప్పారు. కిలో రూ.45లు చొప్పున బి.తిప్పేస్వామి వేలంలో బియ్యాన్ని సొంతం చేసుకున్నట్లు వెల్లడిం చారు. 582కిలోల బియ్యానికి వేలం నిర్వహించగా రూ.26,190 వేల ఆదాయం ఆలయానికి సమకూరినట్లు ఆలయ అధికారి అంగదాల కృష్ణయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దేవాలయంలో ప్రత్యేక పూజలు



**అనంతపురం, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో ఉన్నటువంటి హరిహరపుత్ర దేవాలయంలో శనివారం వేగువ జామున నాలుగు గంటల నుండి స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు అర్చనలు చేసి స్వామివారిని అలంకరించారు. అనంతరం ఆలయ గురు స్వాములు మాట్లాడుతూ ప్రతి శనివారం అయ్యప్ప స్వామి దేవాలయంలో సాయంకాల సమయంలో భజనా కార్యక్రమం బిచ్చా ఉన్నందున ప్రతి ఒక్కరూ అయ్యప్ప స్వామి భక్తాలు మాల ధరించిన వారు స్వామివారిని దర్శించుకుని స్వామివారికి ప్రతి వారం వారం రావాలని భక్తాదులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హెడ్ కానిస్టేబుల్ నుండి ఏఎస్సైగా పదోన్నతి కల్పించిన ఎస్పీకి కృతజ్ఞతలు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : శ్రీసత్యసాయి జిల్లా పట్నం పోలీసు స్టేషన్ లో పని చేస్తున్న నూర్ మహమ్మద్ కు మరియు హిందూపురం రూరల్ పోలీసు స్టేషన్ లో పని చేస్తున్న నీలవేణికు హెడ్ కానిస్టేబుల్ నుండీ ఏఎస్సైగా పదోన్నతి లభించింది. ఏఎస్సైలు గా పదోన్నతి పొందిన నూర్ మహమ్మద్ ను కనగానపల్లికు... నీలవేణిను గుంతకల్లు ఒన్ టౌన్ పోలీసు స్టేషన్ కు బదిలీ చేశారు. ఈ ఇద్దరు జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులతో కలసి జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ని శనివారం కలిశారు. పదోన్నతి కల్పించిన జిల్లా ఎస్పీ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. వీరితో పాటు అన్నమయ్య జిల్లాలో పని చేస్తూ ఇటీవల అనంతపురం ఏ.ఆర్ కు బదిలీ అయిన ఆర్ ఎస్ ఐ జాఫర్ పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యుడి హెూదాలో ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, జాఫర్, సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, తేజ్ పాల్, శ్రీనివాసుల నాయుడులు ఉన్నారు.

# ఓపెన్ టెన్త్ ,ఇంటర్ పరీక్షల నిర్వహణపై సమావేశం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఓపెన్ టెన్త్, పరీక్షలపై చీఫ్ ఎగ్జామినర్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లతో శనివారం స్థానిక ఉపాధ్యాయ భవన్లో జిల్లా విద్యాశాఖ అధికారి బి. వరలక్ష్మి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డీఈవో మాట్లాడుతూ ఓపెన్ టెన్త్ ,ఇంటర్ పరీక్షలు సజావుగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల విభాగం ఏసి గోవింద నాయక్ మాట్లాడుతూ ఈ నెలలో జరిగే ఓపెన్ టెన్త్ పరీక్షలకు 5 పరీక్ష కేంద్రాలలో 955 మంది విద్యార్థులు హాజరు కానున్నారని, ఇంటర్ కు 12 కేంద్రాలు కేటాయించాలని, 2794 మంది పరీక్షాలకు హాజరు అవుతారని తెలిపారు. ఈ సమావేశంలో డిఇసి సభ్యులు, బుక్కరాయసముద్రం ఎంఈఓ 2 వి. లింగా నాయక్ , ముట్టాల హెచ్ఎం డి.లక్ష్మీనారాయణ, డి సిఈబి సెక్రటరీ పురుషోత్తం బాబు, ఓబుళపతి పరీక్షలవిభాగం, సి ఎస్, డి ఓ లు పాల్గొన్నారు.

# రా.. కదలిరా బహిరంగ సభను విజయవంతం చేద్దాం

## – నియోజకవర్గ టిడిపి అభ్యర్థి సునీల్ కుమార్



మడకశిర మేజర్ న్యూస్: టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో పెనుకొండ వద్ద కియా కంపెనీకి ఎదురుగా నిర్వహిస్తున్న రా కదలిరా బహిరంగ సభను అధిఖ సంఖ్యలో ఉమ్మడి పార్టీ శ్రేణులు, తరలి వచ్చి విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే ఈరన్న తనయుడు అభ్యర్థి సునీల్ కుమార్ పిలుపుని చ్చారు.శనివారం కోట వెంకటేశ్వర ఆలయం వద్ద ఉంటున్న పార్టీ కార్యాలయంలో అభ్యర్థి సునీల్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా తండ్రి, తనయుడు మాట్లాడుతూ భవిష్యత్తు టిడిపి దే ధైర్యంగా ముందడుగు వేసి రా కదిలి రా సభకు కదలి రావాలని పిలుపుచారు. సమావేశంలో మాజీ ఎంపీపీ ఆదినారాయణ, పార్లమెంట్ రైతు ప్రధాన కార్యదర్శి ఉగ్ర నరసింహ, మాజీ కన్వీనర్ రామాంజినేయులు, కెంచప్ప, మెంబర్ నాగరాజు, కృష్టప్ప, పత్తి కుంట నరేష్, శ్రీనివాసులు, సుధాకర్, మూర్తి నాయక్,తదితర ఉమ్మడి పార్టీల శ్రేణులు కార్యకర్తలు హాజరయ్యారు.

# ప్రత్యేక పూజల్లో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పాలపాటి దిన్నె శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం సందర్బంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పరిశీలకులు నాగభూషణ.కదిరి వైఎస్సార్సీపీ సమ న్వయకర్త ఎమ్మెల్యే మక్బూల్ అహ్మద్, రాష్ట్ర సి.ఇ.సి సభ్య లు పూల శ్రీనివాస రెడ్డి, నియోజక వర్గ నాయ కులు వజ్ర భాస్కర్ రెడ్డిలు విచ్చేశారు. ఆల య కమిటీ చైర్మన్ భాస్కర్ రెడ్డి ఆధ్వ ర్యంలో సాంప్రదాయ పద్దతిలో మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థ ప్రసా దాలు అందుకున్నారు. శాలువలు కప్పి పూల మాలలు వేసిఘనంగా సన్మానించారు. ఆలయకమిటీ చైర్మన్ భాస్కర్ రెడ్డి 71 వ పుట్టినరోజు వేడు కలును ఘనంగా నిర్వ హించారు. కేక్ కోసి నియోజకవర్గ నాయ కులు భాస్కర్ రెడ్డి కి తినిపించి శుభాకాం క్షలు తెలిపారు. జట్పి టిసి అనితా విశ్వనాథ్ రెడ్డి, బీసీ డైరెక్టర్ దశరథ నాయుడు, ఖాద్రీ లక్ష్మి నరసింహ స్వామీ ఆలయ కమి టీ చైర్మన్ గోపాలక్రిష్ణ, లోకేస్వర్ రెడ్డి,కల్లిపల్లి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి లక్ష్మిపతి యాదవ్, జిల్లా. రైతు సంఘం కార్య దర్శి శ్రీధర్ రెడ్డి, జే.సి.యస్ కన్వీనర్ సమి ఉల్లా, ఉత్తన్న, మైనార్టీ నాయకులు నవాజ్ ఖాన్, మాజీ ఎంపీటీసీ రమణ, శివారెడ్డి, తదితరులు కార్య కర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# కిమ్స్ సవీరాలో ఘనంగా వినికిడి దినోత్సవం

- ఇప్పటివరకు 26 మంది పిల్లలకు కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్సలు
- అందరికీ ఉచితంగా ఆపరేషన్లు, రెండేళ్ల స్పీచ్ థెరపీ కూడా..
- పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వడమే లక్ష్యం: డాక్టర్ రాఘవేంద్ర రెడ్డి



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** వినికిడి.. సమస్త ప్రాణికోటికి భగవంతుడు ఇచ్చిన ఓ అద్భుతమైన వరం. దాని సాయంతోనే మన చుట్టూ ఏం జరుగుతోందో కళ్లు మూసుకుని కూడా తెలుసుకోవచ్చు. మన మనసు ప్రతిస్పందించాలంటే కంటితో చూడాలి లేదా చెవులతో వినాలి. కొందరికి ఈ వినికిడి సామర్థ్యం పుట్టుకతోనే ఉండదు. అలాంటి వారిని అలాగే వదిలేయకుండా కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్స చేయిస్తే, బ్రహ్మాండంగా వినగలగడమే కాకుండా, చక్కగా మాట్లాడే అవకాశం కూడా వస్తుంది” అని డాక్టర్ రాఘవేంద్రరెడ్డి తెలిపారు. అనంతపురంలోని కిమ్స్ సవీరా ఆస్పత్రిలో కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్స నిపుణుడైన ఆయన ఆధ్వర్యంలో ఇప్పటివరకు 26 మందికి పూర్తి ఉచితంగా ఈ ఆపరేషన్లు చేశారు. ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా శనివారం ఆస్పత్రి ప్రాంగణంలో ఈ పిల్లలందరితో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వీటిలో పిల్లలంతా ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ, ఈ శస్త్రచికిత్సలకు రూ. 10 లక్షల నుంచి 20 లక్షల వరకు ఖర్చవుతుందని, అయితే ఆస్పత్రిలో మాత్రం ఆరోగ్యశ్రీ, ఈహెచ్ఎస్, అడిప్ లాంటి పథకాల ద్వారా వీటిని పూర్తి ఉచితంగా చేశామని చెప్పారు. వాటితో పాటు రెండు సంవత్సరాల స్పీచ్ థెరపీ కూడా ఉచితంగా ఇస్తున్నామన్నారు. వీటివల్ల అప్పటివరకు మూగ, చెవిటివారుగా ఉన్న పిల్లలు చక్కగా మాట్లాడగలుగుతున్నట్లు వివరించారు. అనంతపురంలో ఈ తరహా ఆపరేషన్లు చేస్తున్న ఏకైక ఆస్పత్రి కిమ్స్ సవీరా మాత్రమేనని ఆయన గుర్తుచేశారు. 2021లో ప్రారంభమైన ఈ శస్త్రచికిత్సలు ఇప్పటివరకు 26 మందికి జరిగాయి. వారిలో 13 మంది అబ్బాయిలు, 13 మంది అమ్మాయిలు ఉన్నారు. ఒక ఏడాది 8 నెలల వయసున్న పిల్లల నుంచి నాలుగేళ్ల 11 నెలల వయసున్నవారి వరకు అందరూ వీరిలో ఉన్నారు. ఇక్కడ మొదలుపెట్టక ముందు విజయవాడ, గుంటూరు, హైదరాబాద్ లాంటి ప్రాంతాలకు వెళ్లి రూ.10-20 లక్షలు ఖర్చుపెట్టి చేయించుకునేవారు. చెవిటి పిల్లలకు ఈ శస్త్రచికిత్స చేయించకపోతే వాళ్లకు మాట రాకపోవడంతో సమాజంలో వారిని చిన్నచూపు చూస్తారు, ఉద్యోగాలు రావు, మిగిలినవారితో కలిసి తిరగలేరు. జీవితాంతం ఆ వైకల్యం ఇబ్బంది పెడుతూనే ఉంటుంది. పిల్లలకు మాటలు రానప్పుడు వెంటనే ఆస్పత్రిలో చూపించాలని, అవసరమైతే ఇలాంటి చికిత్సలు చేయించాలని ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకే ప్రపంచ వినికిడి దినోత్సవాన్ని ప్రపంచ ఆరోగ్యసంస్థ పిలుపు మేరకు ప్రతి సంవత్సరం మార్చి 3న జరుపుకొంటారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ సామాజికవేత్త తరిమెల అమర్‌నాథ రెడ్డి మాట్లాడుతూ, “శస్త్రచికిత్సలు చేయించుకున్న పిల్లలు ఎలా మాట్లాడగలుగుతున్నారు, సమాజంలో సగర్వంగా ఎలా నిలవగలుగుతున్నారు అనేది ఈ కార్యక్రమంతో బాగా స్పష్టమైంది. పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అద్భుతంగా ఉన్నాయి. వివిధ రాష్ట్రాలను ప్రతిబింబించేలా దుస్తులు వేసుకుని యావద్దేశాన్ని చూపించడం ముదావహం” అని చెప్పారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ సవీర హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డా. అబిబ్ రాజా, అనస్థీషియా డా. రవిశంకర్, పీడియాట్రిషన్ డా. మహేష్, ఆడియాలజిస్ట్ డా. నాగిరెడ్డి పాల్గొన్నారు.

# నిరుపేద రోగులకు ఉచితంగా అంబులెన్స్ సేవలు

## – సిఐ శుభకుమార్, మిత్ర బృందం దాతృత్వంతో అందుబాటులో ఉచిత సేవలు

**మడకశిర మేజర్ న్యూస్ :** నిత్యం ఎందుకు పనిరాని కోటి మాటలు చెప్పి పట్టేడ న్నం పెట్టని వారుంటున్న నేటి సమాజంలో బతికుండగానే అత్యవసర వేళల్లో ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలన్న మానవీయత సంకల్పంతో ముందుకొచ్చి ఉచితంగా అంబులెన్స్ సేవలను అందుబాటులోకి తెచ్చి దా తృత్యాన్ని చాటుకోని ఆదర్శంగా నిలిచారు ఓ ఖాఖీ అధికారి. కాకి వనంలో ఖటినాత్ములే కాకుండా కరుణామయులు వుంటారని నిరూపించి నిజంచేసిచూపించారు సర్కిల్ ఇన్స్పెక్టర్ శుభ కుమార్. గతంలో మడకశిర ప్రాంతంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పనిచేసిన సందర్భంలో రోడ్డు ప్రధాంలో ఆపదలో వున్న ఎంతో మందిని స్వంతంగా వెచ్చించి వైద్య సేవలు చేయించి ఈ ప్రాంత ప్రజల మదిలో చెరగని ముద్ర వేసుకొని అప్పుడిలా మారారు.పేదరికంలో మగ్గుతున్న ఎంతోమంది నిరుపేదలకు ఆర్థిక సహాయాన్ని అందించి కుటుంబ సభ్యుడిగా కీర్తి గడించారు.ఈ నేపథ్యంలోనే ఇక్కడి స్థితిగతులను క్షుణ్ణంగా ఆలకించిన అధికారి ఇక్కడ నుండి సుదూర ప్రాంతం బదిలీ పై వెళ్లిన ఈ ప్రాంత వాసులతో అప్పటి మమకారాన్ని సహాయ సహకారం కొనసాగిస్తూ వచ్చారు. ఉచితంగా అత్యవసర వైద్య సేవల నిమిత్తం 3 అంబులెన్స్ వాహనాల సౌకర్యాన్ని ఏర్పాటు కు శ్రీకారం చుట్టి అందుబాటులో తెచ్చా రు. దీనికి తోడు ఈ మధ్యకాలంలో అమరాపురం మండలంకు చెందిన అనారోగ్యం బారిన పడి చిన్నారి మడకశిర ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మరణించగా స్వగ్రామం వెళ్ళేందుకు అంబులెన్సులు అందుబాటులో లేకపోవ డంతో , ప్రైవేటు అంబులెన్స్ లకు అద్దె చెల్లించే స్తోమత లేక కుటుంబ సభ్యులు చిన్నారి మృతదేపాన్ని మోటార్ సైకిల్ పైన తీసుకుపోయిన సమాచారం ప్రసార మాధ్యమాల్లో పత్రికల్లో వచ్చిన కథనాలను చూసి చలించిన సిఐ శుభ కుమార్ అంబులెన్స్ లేక పేదలు కష్టాల కడలిలో సాగకుండా వుండాలని తలంచి తన మిత్ర బృందం సాయంతో అంబులెన్సులు అందుబాటులోకి తెచ్చారు. ఇందులో భాగంగానే అగలి రొల్ల మండలాలకు ఒకటి , అమరాపురం – గుడిబండ మండల కేంద్రాలకు ఓ వాహనం, నియోజక వర్గ కేంద్రం మడకశిర కు అంబులెన్సులను అందుబా టులో ఉంచారు. ఈ అత్య వర సేవలు నియోజక వర్గంలోని ఆస్పతుల సేవలందించే మాత్రమే ప్రజలు వినియోగించు కోవాలని నిర్వాహుతుడు రఘునాథ్ సూచించారు. అదే విధంగా కేవలం అంబులెన్స్ నిర్వాహణ నిమిత్తం బాదితులు కేవలం డీజిల్ లేదా పెట్రోల్ వేయించుకుని డ్రైవర్ బ్యాట చెల్లించి ఈ అంబులెన్స్ సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. అత్యవసర సేవల నిమిత్తం అంబులెన్స్ సర్వింసును ఎంఎస్ రఘునాథ్ 9949088338 నెంబర్కు సంప్రదించి సేవలు పొంది సద్వినియోగం చేసుకోవాల పేర్కొన్నారు.



# రెండో రోజు ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

అమడగూరు, మేజర్ న్యూస్: మండలం పరిదిలోని శీతిరెడ్డిపల్లి సమీపంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు రెండవ రోజు ద్వితీయ సంవత్సరం తెలుగు, హిందీ పరీక్షలకు మొత్తం 78 మంది విద్యార్థులకు గాను 73 మంది విద్యాహాజరయ్యారు. రెండవ రోజు పరీక్షలు సజావుగా జరిగాయి అని ప్రిన్సిపాల్ ప్రభాకర్, డిపార్మెంటల్ అధికారి శశికళ తెలిపారు.

# మంత్రి పర్యటనను జయప్రదం చేయండి

నల్లచెరువు, మేజర్ న్యూస్ : రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి నేడు వైఎస్సార్ అసరా కార్యక్రమంలో పాల్గొనడం జరుగు తుందని వైసిపి నాయ కులు తెలిపారు. తదుపరి వైఎస్సార్సీపీ మండల పార్టీ కార్యాలయం ప్రా రంభం మంత్రి చేతులు మీదుగా నిర్వహిం చడం జరుగున ని, కార్యక్రమానికి పార్టీ శ్రేణులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలని మండల నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు.

# పోలియోపై రెండు చుక్కలతో నిరంతర విజయం

**- డిప్యూటీ డిఎంహెచ్వో సెల్వియా సాల్మన్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రెండు పోలియో చుక్కలతో పోలియోపై నిరంతరంగా విజయం సాధించవచ్చునని డిప్యూటీ డిఎంహెచ్ఓ-సెల్వియా సా ల్మాన్ తెలిపారు. ఈ సందర్భంగా మూడవ తేదీన నిర్వహించబడే పోలియో దినం పై వారు ఆసుపత్రి అధికారులు సిబ్బందిని తో కలిసి ప్రజలకు అవగాహన ర్యాలీని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ పోలియో రహిత పట్టణంగా తీర్చిదిద్దాలని, తల్లిదండ్రులను తమ పిల్లలకు రక్షణ కల్పించడంలో ఎలాంటి తప్పులు చేయవద్దని, పోలియో మోతాదును ప్రతిసారి ఇవ్వాలని, పోలియోపై విజయం సాధించడంలో తల్లిదండ్రులు సహకరించాలని తెలిపారు. 0-5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని,నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు ఎంతో అవసరమని తెలిపారు. మొత్తం అర్బన్ మున్సిపాలిటీ ఏరియాలో 61 పోలియో కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఉదయం ఏడు గంటల నుండి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని తెలిపారు. కావున ప్రజలు తప్పకుండా తమ పిల్లలకు పోలియో కేంద్రాలకు అనుకూలమైన చోట వెళ్ళి,చుక్కలు వేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమములో పిపి యూనిట్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్. సురేష్ నాయక్, డాక్టర్ శ్వేత, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, వార్డు ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, సిఓ లు అన్నా లక్ష్మీనారాయణ, మారుతి తోపాటు అంగన్వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికలు స్వేచ్ఛగా జరిగేలా అధికారులు కృషి చేయాలి - ఆర్డీవో




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా నియోజకవర్గంలోని అధికారులు తమ విధులను నిర్వర్తించాలని ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయంలో నియోజకవర్గంలోని ధర్మవరం, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ మండలాలలోని ఎన్నికలకు సంబంధించిన అధికారులతో వారు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఎన్నికలు విధులు, నిర్వర్తించాల్సిన బాధ్యతలు, చేపట్టాల్సిన విధి విధానాలపై వివరణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రతి పోలింగ్ బూత్ లో ఎన్నికలకు సంబంధించిన వసతులు, సౌకర్యాలు అన్నీ ఉన్నాయా? లేదా? స్పష్టమైన సమాచారాన్నితో ముందుండాలని తెలిపారు. పోలింగ్ బూతులలో సౌకర్యాలు ఓటర్లకు ఓటు వేసేందుకు అనుకూలమైన వాటిపై ప్రత్యేక దృష్టిని సాధించాలని తెలిపారు. ఏ పోలింగ్ బూత్ లో కూడా ఎటువంటి తప్పిదాలు లేకుండా, రాష్ట్ర ఎన్నికల అధికారులు తెలిపిన మేరకు ప్రతి అధికారి నియమ, నిబంధనలను పాటించి, ఎన్నికలు విజయవంతం కావు టలో కీలక పాత్ర వహించాలని తెలిపారు. అదేవిధంగా సెక్టార్ ఆఫీసర్లు, సెక్టార్ పోలీసులు, సూపర్వైజర్లు ఎన్నికలు విజయవంతం కావడంలో బాధ్యతతో కూడిన విధులను నిర్వర్తించినప్పుడే ఎన్నికలు సజావుగా జరుగుతాయని తెలిపారు. ఈ సమావేశంలో తెలిపిన ప్రతి విషయము అత్యంత ప్రాముఖ్యత తో కూడిన విషయము అని వారు మరోసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామ్కుమార్, అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, డిఏఓ రమేష్ బాబు, నియోజకవర్గంలోని నాలుగు మండలాల తహసిల్దార్లు, 32 మంది సెక్టార్ ఆఫీసర్లు, 32 మంది సెక్టార్ పోలీసులు, 28 మంది సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# ఆస్తి, ఖాళీ జాగా పన్నుపై వడ్డీ మాఫీ: మున్సిపల్ కమిషనర్



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఆస్తి పన్ను, ఖాళీ జాగా పన్నుపై వడ్డీ మాఫీను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రామ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ జీవో నెంబర్ 35 ప్రకారం ఆస్తి,కాళీజాగా పన్నుల విషయంలో ఈ ఆర్థిక సంవత్సరం వరకు ఉన్న పాత బకాయిలు పన్నుపై విధించిన వడ్డీని ఏక మొత్తంగా మాఫీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ వడ్డీ మాఫీ పొందాలంటే పన్ను చెల్లింపు దారులు బకాయి ఉన్న మొత్తాన్ని ఈ ఆర్థిక సంవత్సరంతో సహా ఒకేసారి ఏక మొత్తంగా ఈనెల 31వ తేదీ చెల్లించినట్లయితే ఈ వడ్డీ మినహాయింపు వర్తిస్తుందని వారు తెలిపారు. కావున ఆస్తి పన్ను చెల్లింపుదారులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వడ్డీ మినహాయింపు లబ్ధిని పొందాలని తెలిపారు. పన్ను చెల్లింపులు పన్నుల వసూలు కౌంటర్ నందు కానీ సంబంధిత వార్డు సచివాలయంలో గాని చెల్లించవచ్చునని, అంతేకాకుండా పన్నులను ఆన్లైన్ ద్వారా, నెట్ బ్యాంకింగ్ ద్వారా, డెబిట్ అండ్ క్రెడిట్ కార్డుల ద్వారా, యూపీఐ ద్వారా కానీ చెల్లించవచ్చునని తెలిపారు. పన్ను చెల్లింపు కేంద్రములు మున్సిపల్ ఆఫీసు నందు లేదా ఎల్సికేపురం సచివాలయము లేదా ఎల్ పి సర్కిల్ (అన్నా క్యాంటీన్), ఎస్బిఐ కాలనీలోని సచివాలయం, పార్థసారథి-2 సచివాలయములలో ఉదయం 8 నుండి సాయంత్రం 6 వరకు పని చేస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని మున్సిపల్ ఆదాయ అభివృద్ధికి సహకరించాలని తెలిపారు

# టీడీపీకి విజయాన్నందించేది మహిళలే!!

**-మహిళలతో మమేకమై ముందుకు సాగుతున్న పరిటాల జ్ఞాన**



**ధర్మవరం మేజర్ న్యూస్** తెలుగుదేశం పార్టీకి విజయం అందించేది మహిళలేనని పరిటాల శ్రీరామ్ సతీమణి పరిటాల జ్ఞాన అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా 3వరోజు శనివారం 2వ వార్డు లోని శాంతినగర్ లో విస్తృ తంగా పర్యటించారు. మున్సి పల్ కార్యాలయం దగ్గర నుంచి తన ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళలతో మమేకమవుతూ ముందుకు సాగారు. కాలనీలో పరిటాల జ్ఞానకి ఘన స్వాగతం లభించింది. బాబు సూపర్ సిక్స్ పథకాల గురించి ఇంటింటా వివరిస్తూ ఆమె ముందుకు సాగారు. అన్నిచోట్ల ప్రజల నుంచి మంచి స్పందన కనిపించింది. కొన్ని చోట్ల విద్యార్థులు, గృహిణులతో సమావేశమై వారి కష్టనష్టాలు తెలుసుకున్నారు. అలాగే సూపర్ సిక్స్ పథకాల వలన మహిళలకు ఎంత లబ్ధి జరుగుతుందన్నది వివరించారు. ఈ సందర్భంగా జ్ఞాన మాట్లాడుతూ ధర్మవరంలో పర్యటిస్తున్న సమయంలో పరిటాల శ్రీరామ్ పై ప్రజలు ఎంతో అభిమానం చూపిస్తున్నారని.. పరిటాల శ్రీరామ్ ఎమ్మెల్యే అయితే ధర్మవరం నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ప్రజలు భావిస్తున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ధర్మవరంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరడం ఖాయమని.. మరోసారి చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'రా కదలిరా' బహిరంగ సభను విజయవంతం చేద్దాం



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** రా కదలిరా బహిరంగ సభను విజయవంతం చేద్దామని పెనుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు పెనుకొండ నియోజకవర్గ తెలుగుదేశం జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 4వ తేదీన సాయంత్రం మూడు గంటలకు మన జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు కియా కంపెనీకి ఎదురుగా రా కదలిరా బహిరంగ సభ ఉంటుందని, కావున నియోజవర్గం నుండి పెద్ద ఎత్తున తెలుగుదేశం, జనసేనపార్టీ నాయకులు, కార్యకర్తలు విచ్చేసి సభను విజయవంతం చేద్దామని సవితమ్మ కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాధవ నాయుడు, మాజీ జడ్పిటిసి నాగులూరు నారాయణస్వామి, సోమందేపల్లి మాజీ జెడ్పిటిసి వెంకటరమణ, బాలకృష్ణ చౌదరి ఉత్తమ్ రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు ఆంజనేయులు, గుడిపల్లి మాజీ సర్పంచ్ రంగప్ప, మాగే చెరువు సర్పంచ్ నరసింహులు, వెలగమాకలపల్లి మాజీ ఎంపీటీసీ నరసింహులు, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ కార్యాలయంలో అర్బన్ సెక్టార్ సమావేశం



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ ఐసిడిఎస్ కార్యాలయంలో పెనుకొండ అర్బన్ సెక్టార్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సెక్టార్ మీటింగ్‌కు సీఐటీయూ జిల్లా కార్యదర్శి రమేష్, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షులు జయమ్మ, కార్యదర్శి భావమ్మ హాజరైయ్యారు. ఈ సందర్భంగా అంగన్వాడి సమస్యలు పరిష్కారం కోసం నూతనంగా సెక్టార్ కమిటీ అధ్యక్షులుగా లక్ష్మీదేవి, కార్యదర్శిగా సావిత్రమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# పోలియో రహిత గ్రామంగా చేద్దాం

**- మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పుష్పలత**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పోలియో రహిత గ్రామంగా చేద్దాం అని మెడికల్ ఆఫీసర్ వి. పుష్పలత తెలిపారు. ఈ సందర్భంగా రూరల్ పరిధిలో గల దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ పుష్పలత ఆధ్వర్యంలో గొట్లూరు గ్రామంలో పల్స్ పోలియోపై ర్యాలీని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రూరల్ పరిధిలో 4,436 మంది ఐదు సంవత్సరాల లోపు పిల్లలు కలరని మార్చి మూడున పోలియో బూత్‌లో పిల్లలకు పోలియో చుక్కలు వేస్తామని తెలిపారు. సిహెచ్ఓ కళావతి, హెల్త్ సూపర్వైజర్ రాజశేఖర్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్లు ఆంజనేయులు, చౌడయ్య, బ్రహ్మానంద రెడ్డి, సత్యనారా యణ ,ఏఎన్ఎం నీరజాక్షి తోపాటు ఎంఎల్ హెచ్పి అఖిల, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానవతను చాటుకున్న ఆదర్శ దంపతులు

**- రక్త బంధం ఆర్గనైజేషన్ సంస్థ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా బత్తలపల్లి ఆర్‌డిటి హాస్పిటల్ లో అనంతపురం కి చెందిన సిద్దిక తల సేమియాతో రక్తం తక్కువ ఉండడంతో ఓ ప్లస్ వీ బ్లడ్ కావాలని రక్త బంధం ఆర్గనైజేషన్ వారికి సమాచారం అందింది. వీరయ్య, అనితలు వెంటనే రక్తదానం చేశారు. అనంతరం సిద్దిగా కుటుంబ సభ్యులు వీరయ్యకు అనితకు రక్తబంధం ఆర్గనైజేషన్కు కృతజ్ఞతలు తెలియజేశారు. అనిత నాలుగవసారి, వీరయ్య ఇప్పటివరకు 15 సార్లు రక్తదానం చేయడం జరిగిందని, రక్త బంధం ఆర్గనైజేషన్ అధ్యక్షులు కన్నా వెంకటేష్ తెలిపారు.

# ఆర్టీసీ అభివృద్ధికి సహకరించండి

**- డిపో మేనేజర్ సత్యనారాయణ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఆర్టీసీ ఆదాయ అభివృద్ధికి ప్రయాణికులు వ్యాపారస్తులు సహకరించాలని డిపో మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ధర్మవరం-పులివెందల రూట్ లో లక్కీ డీప్ లాటరీ ప్రయాణికుల సమక్షంలో తీయడం జరిగింది. విజేతలైన వారందరికీ కూడా బహుమతులను డిపో మేనేజర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ మొదటి బహుమతి శ్రీనివాసులు -పులివెందుల, రెండవ బహుమతి షరీఫ్-వెలి దండ్ల, మూడవ బహుమతి వినోద్ కుమార్- పార్లపల్లి లక్కీ టీపులో విజేతలు అయినారని తెలిపారు. ప్రయాణికుల సంక్షేమమే మా ధ్యేయమని వారు తెలిపారు. ఆర్టీసీ బస్సులలో ప్రయాణికులు సలహాలు, సూచనలు, ఫిర్యాదులు కూడా చేయవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటేశులు, ఆఫీస్ సూపర్డెంట్ ప్రేమ్ కుమార్, ఆఫీసు సిబ్బంది, ఎడిసిలు, అసోసియేషన్ నాయకులు, డ్రైవర్లు, కండక్టర్లు ప్రయాణికులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియోపై ర్యాలీ.. వైద్య సిబ్బంది



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : ఈనెల 3 నుంచి మూడు రోజులపాటు పల్స్ పోలియో చుక్క లు వేసే కార్యక్రమం చేపట్టడం జరుగు తోందని, ప్రతి చిన్నారికి చుక్కలు వేయించు కోవాలని వైద్య సిబ్బం ది ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పుడే పుట్టిన పాప నుంచి ఐదేళ్ల లోపు పిల్లల ఆరోగ్య సంర క్షణే లక్ష్యంగా ఏటా కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాన్ని చేపడు తున్నాయి. ఇందులో భాగంగా మార్చి 3న ఆదివారం పల్స్ పోలియో చుక్కల పంపిణీకి ఏర్పాట్లు చేశారు. మండల వ్యాప్తంగా ఐదు సంవత్సరాల లోపు చిన్నారులు 4381 ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారులతో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన పల్లె



ఓబులదేవరచెరువు మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో కేంద్రంలో శనివారం వివిధ అనారోగ్య కారణా లతో బాధ పడుతున్న పలువురిని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి శని వారం పలువురి ఇళ్లకు వెళ్లి పరామర్శించి ఆర్థిక సహాయం అంద జేశారు. మండల ఎస్సీ సెల్ టిడిపి నాయకు లు అంజనప్ప ప్రమా దంలో కాలు విరిగింది. అదేవిధంగా పాత్రికే యులు పూల శంకర, ఇటీవల అనారో గ్యానికి గురయ్యాడు. ఆయనతోపాటు మరొ కరిని ఆయన మాట్లాడి ధైర్యం చెప్పారు. ఆయ న వెంట తెలుగుదేశం నాయకులు కన్వీనర్ జయచంద్ర, మాజీ జెడ్పిటిసి పిట్ట ఓబుల్ రెడ్డి, సుధాకర, అబ్బు లు, చాంద్ బాషా, శానుతో పాటు పలువురు ఉన్నారు.

## పోలియో మహమ్మారిని నిర్మూలిద్దాం



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : పోలియో మహ మ్మారిని పూర్తిస్థాయిలో నిర్మూలించి చిన్నారులకు మెరుగైన ఆరోగ్యాన్నిద్దామని, ప్రభుత్వ వైద్యాధికారి భాను ప్రకాష్ నాయక్ తెలిపారు. ఆదివారం నుండి జరిగే పల్స్ పోలియో కార్యక్రమా న్ని జయప్రదం చేయాలని ఆయన సిబ్బంది తో ర్యాలీ నిర్వహిం చారు. 0 -5 సంవత్స రాలలోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయించా ల్సిన బాధ్యత మనంద రిపై ఉందన్నారు. మండల వ్యాప్తంగా 73 పోలియో చుక్కల కేంద్రాలు, ఒక మొబైల్ టీం, ద్వారా4854 మంది అప్పుడే పుట్టిన చిన్నారులకు ఐదు సంవత్సరాలు వయ సు గల బిడ్డలకు కూడా13,337 గృహా లు సందర్శన ద్వారా, అర్హులైన పిల్లలకు పోలియో చుక్కలు వేయడం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని ఆయన తెలిపారు. పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్య క్రమంలో వైద్యా ధికారి కమల్ రోహిత్, వైద్య సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఎన్. రెడ్డివారి పల్లి గ్రామానికి చెందిన రంజాన్ వలి(38) శుక్రవారం గుండెపో టుతో మృతి చెందా డు. విషయం తెలుసు కున్న కదిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మాక్బూల్ అహ్మద్ తనయుడు అఖీల్ శనివారం ఆ పార్టీ మండల కన్వీనర్ కొత్త రంగారెడ్డి, స్థానిక నాయకులతో కలిసి మృతుడి స్వగ్రామానికి చేరుకొని మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రూ. 20,000 ఆర్థిక సహా యం అందించి అండ గా ఉంటామని భరోసా ఇచ్చారు. అలాగే స్థానిక సింగిల్ విండో అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి రూ. 10,000 ఆర్థిక సాయం అంద జేశారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ జి పుల్లారెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు సుబహాన్, సీనియర్ నాయకుడు శామీర్ భాష, మాజీ మండల కన్వీనర్ బాబా ఫక్రుద్దీన్, గ్రామ కన్వీనర్ అస్లాం, శ్రీరాములు, ఉప సర్పంచ్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి కందికుంట ఆర్థిక సాయం

నంబులపులకుంట, మేజర్ న్యూస్ : మండలంలోని ఎన్. రెడ్డివారి పల్లి గ్రామం లో వుండే రంజీ గుండె పోటు తో మరణిం చారు. వారి కుటుం బాని కిరూ. 10, 000 ఆర్థిక సహాయం సాయం ను శనివారం కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ అందజేశారు. గుండెపోటుతో మృతి చెందిన విషయాన్ని తెలుగుదేశం పార్టీ నాయకుల ద్వారా తెలు సుకున్న కంది కుంట వెంకటప్రసాద్ మండల నాయకుల ద్వారా ఆ కుటుం బానికి ఇచ్చినట్లు టిడిపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.



# రా కదలిరా బహిరంగ సభకు తరలి రండి

తనకల్లు, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్ర సాద్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని సరోజమ్మ కుట్టు మిషన్ సెంటర్ నందు శనివారము తెలుగు దేశం పార్టీ మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి మండల తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావే శంలో ఆయన మాట్లా డుతూ ఈనెల 4వ తేదీన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబునాయుడు కియా కంపెనీకి ఎదురుగా రా కదలిరా బహిరంగ సభ నిర్వహించ నున్నారు. కావున మండలంలోని తెలుగుదేశం పార్టీ, జనసేనపార్టీ నాయ కులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ సభను జయప్రదం చేదయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్ర మంలో మాజీ మండల కన్వీనర్ శంకర్ నాయుడు, మహిళా అధ్యక్షురాలు తోట సరోజమ్మ, ప్రధాన కార్యదర్శి నాగేంద్ర ప్రసాద్, పీజీ మల్లికా ర్జున, సోంపాలెం నాగభూషణ,మాజీ



ఎంపీటీసీలు మంజు నాథ్, వార్డు మెంబర్ దామోదర్ ,మా భాష, శ్రీధర్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, మాధవరెడ్డి, రామాం జులు రెడ్డి మైనార్టీ నాయకులు దస్తగిరి, జియావుల్లా, ఫకీర్ సాబ్, జన సైనికుడు నవీన్, ఓబులేసు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న ఎన్నికల సిబ్బంది

### - గోనుగుంట్ల వర్గీయులు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా క్షేత్రస్థాయి ఎన్నికల సిబ్బంది వ్యవహరిస్తున్నారని, ఎన్నికల ప్రక్రియకు ప్రాణాధారమైన ఓటర్ల జాబితా తయారీలో అవకత వకలకు పాటు పడుతూ అర్హులైన ఓటర్లు తమ విలువైన ఓటు హక్కును కోల్పో యేలా ప్రవర్తిస్తున్నారని, తక్షణమే సంబంధిత ఉన్నతాధికారులు తగు నివారణ చర్యలు తీసుకోవాలని శని వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో గోనుగుంట్ల వర్గీయులు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని రాఘవ పల్లి లో శాశ్వత నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తూ, ఉపాధి కోసం తాత్కాలికంగా వలస పోయిన సుమారు 70 మందిని ఓటర్ల జాబి తా నుండి క్షేత్రస్థాయి సిబ్బంది తొలగించారన్నారు. ఈ విషయమై పలు దపాలు సంబంధిత అధికారుల దృష్టికి తెచ్చిన ఫలితం లేకుండా పోయిందన్నారు. ఈ విషయాన్ని బాధితులు జిల్లా కలెక్టర్, ఆర్డీవోల దృష్టికి తెచ్చిన ఫలితం లేదన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేర కు అర్హులైన అందరికీ ఓటు హక్కు కల్పిం చడం, చనిపోయిన శాశ్వత వలస పోయిన వారి పేర్లను తొలగిం చడం చేపట్టాల్సి ఉండగా క్షేత్రస్థాయి సిబ్బంది నిర్వాకం వలన అర్హులైన వారు ఓటు హక్కును కోల్పోగా పలువురు అనర్హులు జాబితాలో చేర్చడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా అర్హులందరికీ ఓటు హక్కు లభిం చేలా ఉన్నతాధి కారులు తక్షణమే చర్యలు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నారా యణస్వామి, దేవేంద్ర, లక్ష్మీనారాయణ, జయ కృష్ణా తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి వితరణ

కదిరి, మేజర్ న్యూస్ : కదిరి రూరల్ మండ లంలోని కొండనా యునిపాలెం, కదిరి బ్రాహ్మణ పల్లి లలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 36 మంది పదవ తరగతి విద్యార్థులకు హర్ట్ టు హెల్ప్ సంస్థ అధ్య క్షులు హరి నాయక్ పరీక్ష సామాగ్రి అందిం చారు. కార్యక్రమంలో హెచ్ఎంలు రఘునాథ్ రెడ్డి, శంకర్ రెడ్డి ఉపా ధ్యాయులు హరీష్, మహేశ్వర్ రెడ్డి, వెంకటరమణ, పద్మావ తి, వసుంధర, నాగమణి, సలీం తదితరులు పాల్గొన్నారు.



## పోలియో మహమ్మారిని తరిమికొడదాం



అమడగూరు, మేజర్ న్యూస్: సమాజాన్ని పట్టిపీ డిస్తున్న పోలియో మహమ్మారిని తరిమి కొడదామని వైద్యా ధికారిణి అపర్ణ పేర్కొ న్నారు. శనివారం పోలి యో కార్యక్రమం పై వైద్య సిబ్బంది ఆధ్వ ర్యంలో పురవీధుల గుండా ర్యాలీ నిర్వ హించి స్థానిక బస్టాండ్ ప్రాం తంలో మానవ హారం ఏర్పాటు చేశా రు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి అపర్ణ మాట్లాడుతూ పోలి యో నిర్మూనం కోసం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఆదివారం పోలియో కార్యక్రమం నిర్వ హిస్తున్నట్లు ఆమె తెలిపారు. పోలియో చుక్కలు అప్పుడే పుట్టిన శిశువు నుంచి ఐదు సంవత్సరాల పిల్లల కు పోలియో చుక్కలు వేయించడం వల్ల కలిగే ఉపయోగం, వేయించకపోవటం వల్ల అనర్థాలను పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహె చ్ఓ బాబా ఫక్రుద్దీన్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు

### - వైద్యాధికారి కల్పనా రెడ్డి



నల్లచెరువు, మేజర్ న్యూస్ : నిండు జీవితానికి రెం డు చుక్కలనీ, పుట్టిన పిల్లల నుండి 5ఏళ్లు లోపు పిల్లలకు తప్ప నిసరిగా పల్స్ చుక్కలు తప్పనీ సరిగా వేయిం చాలని మండల వైద్యాదికారిని కల్పనా రెడ్డి అన్నారు. శని వారం ఆమె ఆధ్వ ర్యంలో మండల ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం నుండి, బస్టాండ్ కూడ లి వరకు పుర వీధుల గుండా ర్యాలీ నిర్వ హించి ప్రజలకు అవ గాహన కల్పించారు. ఆదివారం నుండి 3 రోజులు పాటు నిర్వ హిస్తున్న కార్యక్రమంను సద్వినియోగం చేసు కొని రాబోవు తరానికి అండగా ఉండాల న్నారు. సి.ఎచ్ వో రామచంద్రా రెడ్డి, సూపర్ వైజర్ సుధా కర్, ఏ.ఎన్.యం ఈశ్వరమ్మ, ఎం. ఎల్. ఎచ్.పి గాయత్రి, తస్లమ్, మాధురి, హరిత, హెల్త్ అసి స్టెంట్ నారా యణ, శ్రీనివాసులు రెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ శంకర్, ఫార్మసీస్ట్ చిన్నయ్య, వనజ మ్మ, డీఈవో భార్గవి, ఆశా కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

## 381 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా వ్యాప్తంగా శనివారం జరిగిన ఇంటర్మీడియట్ జనరల్ పరీక్షలకు 381 మంది గైర్హాజరు అయ్యారని పరీక్షల విభాగం కన్వీనర్ వెంకటరమణ నాయక్ తెలిపారు. జనరల్ విద్యార్థులు 16,478 మంది గాను 16, 097 మంది హాజరయ్యారని తెలిపారు. ఒకేషనల్ కోర్స్ కు సంబంధించి విద్యార్థులు 1193 మంది గాను 1156 మంది పరీక్షలకు హాజరయ్యారని, 37 మంది గైరాహాజరైనట్లు తెలిపారు. పరీక్షల్లో ఒక విద్యార్థి మాల్ ప్రాక్టీస్ కావడం జరిగిందని, పరీక్ష కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు.

# పెనుకొండలో జరిగే చంద్రబాబు సభతో తాడేపల్లి దద్దరిల్లాలి

## - ఉమ్మడి జిల్లాల టీడీపీ ఎన్నికల పరిశీలకులు..

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** పెనుకొండ నియోజకవర్గంలోని కియా ఎదురుగా జరిగే రా.. కదలి రా సభకు విచ్చేస్తున్న నారా చంద్రబాబు నాయుడు పర్యటనను ప విజయవంతం చేయాలని ఉమ్మడి జిల్లాల టీడీపీ ఎన్నికల పరిశీలకులు కోవెల మూడి రవీంద్ర (నాని), మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు పేర్కొన్నారు. శనివారం పుట్టపర్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎన్నికల పరిశీలకులు కోవెల మూడి రవీంద్రతో పాటు పుట్టపర్తి టీడీపీ పరిశీలకుడు బచ్చల పుల్లయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకులు రవీంద్ర (నాని) మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ అధికారంలోకి రావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పిల్లల భవిష్యత్ కోసం చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం కూడా అంతే ఉందన్నారు. అభివృద్ధిలో వెనుకబడిన అనంతపురం ,సత్యసాయి జిల్లాలు అభివృద్ధి పథంలో నడవాలంటే టీడీపీకి పూర్తి అధికారం ఇవ్వాలనీ ప్రజలకు పిలుపునిచ్చారు. ఉమ్మడిజిల్లాలో 14 స్థానాలు టీడీపీ కైవసం చేసుకొని టీడీపీ కి కంచుకోట అని మళ్ళీ నిరూపించుకోవాలని అన్నారు. టికెట్ల కోసం పోటీ కాదు టీడీపీని గెలిపించడానికి కార్యకర్తలు పోటీ పడాలన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పుట్టపర్తి టికెట్ పై



నాయకులు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతున్న మాజీ మంత్రి

ఇప్పటికే సంకేతాలు ఇచ్చారని ఆమేరకు అధిష్టానం సరైన నిర్ణయంతో మీరు కోరుకున్న వ్యక్తినే సకాలంలో ప్రకటించి అధినేత మంచి నిర్ణయం తీసుకుంటారన్నారు. అప్పటి వరకు మీరు ఎదురు చూడకుండా గ్రామాలలో ఎన్నికల ప్రచారానికి సిద్ధమై పుట్టపర్తి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థినీ ఈ ఎన్నికల్లో గెలిపించి చంద్రబాబుకు కానుక ఇవ్వాలని ఆయన కోరారు. పెనుకొండలో జరిగే రా కదలి రా సభతో తాడేపల్లి జగన్ ప్యాలెస్ దద్దరిల్లేలా సభ మోగాలన్నారు. బచ్చల పుల్లయ్య ,మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప మాట్లాడుతూ రాష్ట్రంలో సైకో ప్రభుత్వం దిగిపోయి సైకిల్ అధికారంలోకి రావడం తథ్యం అన్నారు. విద్యుత్,ఆర్టీసీ చార్జీలు పెంచి నిత్యవసర సరుకులపై వివిధ రకాల పన్నులు విధించిన జగన్ రెడ్డి ప్రభుత్వం ప్రజల నడ్డి విరిగేలా పాలన సాగిస్తోందన్నారు. వీటికి స్వస్తి పలకాలంటే ఓటు ఆయుధంతో ఫ్యాన్ రెక్కలు విరిస్తే జగన్ మెడలు విరిగిపోవడం ఖాయం అన్నారు. అనంతరం మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తోపాటు బచ్చల పుల్లయ్య చేతుల మీదుగా అన్ని మండలాలకు టీడీపీ ఎన్నికల శంఖారావం కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 6 మండలాల టిడిపి మండల కన్వీనర్లు పాల్గొన్నారు.




# ప్రధానమంత్రి సూర్య ఘర్ రూఫ్‌టాప్ సోలార్ ప్యానల్ ద్వారా సబ్సిడీ పొందండి

## - అనంతపురం రూరల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం గంగాధర్

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ప్రధానమంత్రి సూర్య ఘర్ ముక్త్ బిజిలి యోజన.. రూఫ్ టాప్ సోలార్ ప్యానెల్ పై సబ్సిడీ పొందే అవకాశం ఉందని అనంతపురం రూరల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం. గంగాధర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల ప్రకటించిన ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముక్త బిజిలి యోజనకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని దీని ద్వారా సబ్సిడీ ధరకే ఇంటి పైకప్పు పై సోలార్ ప్యానెల్ ఏర్పాటు చేసుకోవడానికి మార్గం సుగమం అయిందని తెలిపారు. ఈ కేంద్ర ప్రభుత్వ పథకాన్ని ధర్మవరం పట్టణ ప్రజలు వ్యాపారస్తులు సద్వినియోగం చేసుకునే అవకాశం లభించింది అని తెలిపారు. అంతేకాకుండా ఈ పథకంతో ఇంటికి జీవితకాలం ఉచితంగా విద్యుత్ పొందే అవకాశం ఉందని తెలిపారు. సామాన్యులకు, ప్రభుత్వానికి ప్రయోజనం ఉంటుందని, ఈ పథకం వల్ల సామాన్యులు, ప్రభుత్వము రెండు లబ్ది పొందుతాయని తెలిపారు. ఇల్లా పైకప్పు పై సౌర శక్తితో విద్యుత్తును ఉత్పత్తి చేయవచ్చునని తద్వారా విద్యుత్ బిల్లుల నుంచి విముక్తి పొందే అవకాశం ఉందని తెలిపారు. అంతేకాకుండా ప్రతినెల వేల రూపాయలు కూడా ఆదా అవుతుందని, సౌర శక్తి నుంచి మరింత ఎక్కువ విద్యుత్తును ఉత్పత్తి



చేయడం ద్వారా విద్యుత్ అవసరాల్లో భారత్ స్వాలంబన సాధించగలుగుతామని తెలిపారు. 78 వేల రూపాయల వరకు సబ్సిడీ అధికారిక ప్రకటన ప్రకారం ఒక కిలో వాట్ సోలార్ ప్యానెల్ సిస్టంకు కేంద్ర ప్రభుత్వం 30 వేల రూపాయలు సబ్సిడీ ఇస్తుందని, రెండు కిలోవాట్ల ప్యానెల్ కు 60 వేల రూపాయల సబ్సిడీ ఇస్తుందని, మూడు కిలోవాట్ల సోలార్ ప్యానెల్ సిస్టంకు 78 వేల రూపాయలు సబ్సిడీ లభిస్తుందని తెలిపారు. తాకట్టు లేకుండా చౌక వడ్డీ రుణం సబ్సిడీ పోను సోలార్ ప్యానెల్ ఏర్పాటుకు వెచ్చించే అదనపు మొత్తాన్ని రుణం రూపంలో పొందే అవకాశం ఉందని, దీనిపై తక్కువ వడ్డీ కూడా తీసుకుంటారని తెలిపారు. ఈ లోను కోసం సామాన్య ప్రజలు ఎలాంటి పూచికత్తు సమర్పించాల్సిన అవసరం లేదని తెలిపారు. సబ్సిడీ కోసం ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మీనరసింహారెడ్డి, ఏఈలు నాగభూషణం, కొండారెడ్డి, జానకి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# మంచి చేశాం.. మళ్లీ గెలుస్తాం

## - హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి శాంతమ్మ, ఇంచార్జ్ ఈరలక్కప్ప



మడకశిర మేజర్ న్యూస్ : వైకాపా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు మంచి జరగాలని ఆకాంక్షించే దృక్పథంతో పనిచేస్తున్నారని తద్వారా మళ్ళీ ప్రజలు ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డిని ఆశీర్వదిస్తారని హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి శాంతమ్మ, మడకశిర నియోజకవర్గం ఇంచార్జ్ ఈరలక్కప్ప పేర్కొన్నారు. శనివారం గుడిబండ మండలం రాళ్లపల్లి పంచాయతీలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన గాని పల్లి లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన సభలో పార్లమెంట్ అభ్యర్థి శాంతమ్మ మాట్లాడుతూ పేద ప్రజల కోసమే సంక్షేమ పథకాలను తీసుకొని రావడం జరిగిందని అందులోనూ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందించడం కోసం వాలంటరీ వ్యవస్థను కూడా తీసుకోరావడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు నిరంతరం పేద ప్రజలకు ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా నేరుగా చేరాలంటే అది ఒక్క ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వాళ్లనే సాధ్యపడుతుందని కావున మరోమారు ప్రజలు జగన్మోహన్ రెడ్డికి పట్టం కట్టాలని ఈ నేపథ్యంలోనే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ముఖ్యమంత్రిని చేయాలని ఆమె కోరారు. మడకశిర నియోజకవర్గ అభివృద్ధికి తాను కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తెచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవిశేఖర్ రెడ్డి, జి బి శివకుమార్, గోవర్ధన్ రెడ్డి వాగేష్, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ దరఖాస్తులను త్వరగా విచారణ పూర్తి చేయాలి

## - టెలి కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం, మేజర్ న్యూస్ :: ప్రత్యేక ఓటరు సవరణ జాబితా కార్యక్రమం - 2024లో భాగంగా పెండింగ్ ఫామ్- 6, 7, 8 దరఖాస్తుల విచారణ త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. శనివారం ఫామ్- 6, 7, 8 దరఖాస్తులు, రేషనలైజేషన్, పోలింగ్ కేంద్రము మార్పు , పోలింగ్ కేంద్రము/పాఠశాలల పేరు మార్పు, తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, ఆర్డీఓలు జి.వెంకటేష్, రాణి సుస్మిత, వి.శ్రీనివాసులు రెడ్డి, ఈఆర్ఓలు, తహశీల్దార్ లు, మున్సిపల్ కమిషనర్ లు, ఈడిటి, ఎన్నికల సెల్ అధికారులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫామ్- 6, 7, 8 దరఖాస్తులు పెండింగ్ ఉంచకుండా సకాలంలో పరిష్కరించాలని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదన్నారు. ఎన్నికల కమీషన్ సూచనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. దరఖాస్తులు, రేషనలైజేషన్ అనగా పోలింగ్ Auxiliary కేంద్రము, పోలింగ్ కేంద్రము మార్పు , పోలింగ్ కేంద్రము/పాఠశాలల పేరు మార్పు, తదితర అంశాల విషయమై రాజకీయ పార్టీల సమావేశము 04.03.2024వతేదీన మధ్యాహ్నం 03.00 గంటలకు జరుపబడునని తెలియజేయటమైనది. క్రిటికల్ , వల్నరబుల్ పోలింగ్ కేంద్రాలు పోలీసు శాఖ వారితో సంప్రదించి నివేదిక పంపాలన్నారు. వారు అన్ని నియోజకవర్గాలలో దరఖాస్తులను పరిశీలించి నివేదికలను 06.03.2024వ తేదీలోగా సమర్పించవల యునని ఆదేశించారు. నియోజకవర్గ స్థాయిలో రాజకీయ పార్టీలు , పాత్రికేయులు సమావేశాన్ని ఈనెల 10వ తేదీ లోగా నిర్వహించాలన్నారు. పోలింగ్ కేంద్రములో పోలింగ్ కేంద్రము నెంబరు, బూత్ స్థాయి అధికారి పేరు, ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులకు , పోలీసు స్టేషన్ ఇంచార్జ్ అధికారుల పేర్లను పేయింట్ తో వ్రాయించవలెనని ఆదేశించారు. పోలింగ్ కేంద్రములలో ఇంకనూ కనీస సౌకర్యాలు లేని యెడల త్వరగా పూర్తి చేయవలనని ఆదేశించారు. డిస్ట్రిబ్యూషన్ ఏర్పాట్లు , ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్ లను పకడ్బందీగా పూర్తి చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

# ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే బాలకృష్ణ

## - బసవ తారక ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ వారి సౌజన్యంతో

హిందూపురం మేజర్ న్యూస్:- శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సహాయ సహకారాలతో, బసవ తారక ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ వారి సౌజన్యంతో హిందూపురం పట్టణంలోని చౌడేశ్వరి కాలనీలో ఉన్న ఎమ్మెల్యే బాలకృష్ణ నివాసం ఆవరణంలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు రోజులు పాటు నిర్వహించే ఈ వైద్య శిబిరం శనివారం టిడిపి నాయకులు కార్యకర్తలు సమక్షంలో ఆరోగ్య వైద్య సిబ్బంది రిబ్బన్ కట్ చేసి క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరం ప్రారంభోత్సవం గావించారు, తొలుత స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఎన్టీఆర్ అమర్ రహే, ఎన్టీఆర్ అమర్ రహే, ఎమ్మెల్యే బాలకృష్ణ జిందాబాద్ అనే నినాదాలు చేశారు, హిందూపూర్ నియోజకవర్గం ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఎంతో దృఢ సంకల్పంతో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని డాక్టర్లు పేర్కొన్నారు, వైద్య శిబిరానికి విచ్చేసే రోగులకు ఉచితంగా రక్త పరీక్షలు, అల్ట్రా స్కానింగ్, సాధారణ స్కానింగ్ తదితరలాంటి చికిత్సలు నిర్వహించడం జరుగుతుందని వ్యాధి నిర్ధారణ అయినా వారికి ఉచితంగా ఆపరేషన్ నిర్వహించడం జరుగుతుందన్నారు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ హిందూపురం నియోజకవర్గం అభివృద్ధితోపాటు ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించి ఇప్పటికే సంవత్సరమునండి ఉచితంగా మొబైల్ వాహనం ద్వారా వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారని స్థానిక టిడిపి నాయకులు పేర్కొన్నారు. ప్రస్తుతం ఏర్పాటుచేసిన ఉచిత క్యాన్సర్ ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం ఈ ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగకరంగా ఉందని తెలిపారు .ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



# మెడికల్ మాఫియాపై చర్యలు తీసుకోవాలి

**- సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు**




**ధర్మవరం మేజర్ న్యూస్.** ధర్మవరంలో పిచ్చు మీరుతున్న మెడికల్ మాఫియా పై చర్యలు తీసుకోవాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు డిమాండ్ చేశారు. పట్టణంలోని స్థానిక సిపిఐ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లా డుతూ కొన్ని హాస్పిటల్ లో మెడికల్ మాఫి యాగా తయారైందన్నారు. ప్రతిరోజు పట్టణంలోకి 30 వేల నుండి 40 వేల వరకు రోగాల బారిన పడి రోగులు ప్రైవేట్ హాస్పిటల్ కి వస్తు ంటే ఇక్కడ ఉన్నటువంటి హాస్పిటల్లో ఓ మెడికల్ మాఫియాగా తయా రై ప్రతి చిన్న జబ్బుకే టెస్టింగ్, స్కానింగ్లు లంటూ రోగుల నుండి వేలా ది రూపాయలు దండుకుంటున్నారని ఆయన ఆరోపించారు. టెస్టింగ్ ల్యాబ్ లకు, స్కానింగ్ సెంటర్ లకు ఎలాంటి పర్మిషన్ లేపకపోయినా ప్రైవేట్ హాస్పిటల్ డాక్టర్లతో కుమ్మక్కై విచ్చలవిడిగా నడుపుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారన్నారు. ఇప్పటికే పలుమార్లు రోగులు పట్టణ ప్రజలు అధికారులకు చెబుతున్న పెడచెవిన పెడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా డీఎంహెచ్ఓ గారు స్పందించి తగు చర్యలు తీసుకొని డిమాండ్ చేశారు.

**కమీషన్లు కోసం ప్రయివేట్ డాక్టర్ల కక్కుర్తి.**

జిల్లాలోని అన్ని పట్టణాలలో ఉన్న, ప్రైవేట్ డాక్టర్లు, మరియు పల్లెల్లో పనిచేసే ఆర్ ఎం పి లు సవేరా ఆసుపత్రికి రిఫర్ చేస్తున్నారని అందుకు వారికి ప్రతిఫలంగా ప్రతి ఆపరేషన్ పెషేంట్ కు ఛార్జ్ చేసే ఫీజ్ లో 5నుండి 10% శాతం కమీషన్లు ఇస్తున్నారు. అందుకే ప్రైవేట్ వైద్యులు కమీషన్ కోసం కక్కుర్తి పడి ప్రతి చిన్న ఆపరేషన్ను బూతద్దంలో చూపించి, రోగిని భయపెట్టి మరి ఆసుపత్రికి పంపిస్తున్నారని మధు విమర్శించారు. అదే కాకుండా, సి టి స్కాన్, ఎమ్మార్ ఐ స్కాన్ లో సైతం కమీషన్లు నొక్కుతున్నారు.అంతే కాకుండా రోగికి చేసే అన్ని రక్త పరీక్షల్లో పెద్ద దోపిడీ జరుగుతోంది. డాక్టర్ 50%నుండి 60% కమీషన్ తీసుకుంటున్నారు. వీటిపై క్షేత్ర స్థాయిలో జరుగుతున్న, మెడికల్ మాఫియాపై ఐ ఏ ఎస్ అధికారితో విచారణ చేపట్టి మెడికల్ మాఫియాపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి రవి, సహాయ కార్యదర్శి రమణ, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటనారాయణ పాల్గొన్నారు.

# ప్రత్యేక హెూదా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

**-ఉరవకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పొడపాటి రామానాయుడు**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : రానున్న సాధారణ ఎన్నికలలో కేంద్రంతో పాటు, ఏపీలో కాంగ్రెస్ కూటమి అధికారంలోకి వస్తేనే రాష్ట్రానికి ప్రత్యేక హెూదా సాధ్యమవుతుందని ఉరవకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పొడపాటి రామానాయుడు తెలిపారు. శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామానాయుడు మాట్లాడుతూ తిరుపతి న్యాయ సాధన సభ వేదికగా పిసిసి అధ్యక్షురాలు షర్మిల, రాజస్థాన్ మాజీ ఉప ముఖ్యమంత్రి సచిన్ పైలెట్ కాంగ్రెస్ కూటమి అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ప్రకటన చేస్తామని హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ బిజెపి అధికారంలోకి వస్తే పదేళ్లు ప్రత్యేక హెూదా ఇస్తామన్న హామీని తుంగలోకి తొక్కినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ అధికారంలోకి వచ్చాక ప్రత్యేక హెూదాను కేంద్రం వద్ద తాకట్టు పెట్టారని విమర్శించారు. కాంగ్రెస్ కూటమి అధికారంలోకి వస్తేనే బడుగుల జీవన స్థితిగతులు మెరుగుపడతాయని తెలిపారు. కాంగ్రెస్ కూటమి అధికారంలోకి వస్తే రాష్ట్రంలో పేదల కోసం ఇందిరమ్మ గ్యారెంటీ పథకం కింద ప్రతి కుటుంబానికి రూ 5 వేల నగదు సాయం అందిస్తున్నట్లు తెలిపారు. రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందచేస్తామని, రైతులకు రూ.2లక్షల రుణమాఫీ అమలు చేయనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా సాధ్యమైతేనే పరిశ్రమల ఏర్పాటుకు వెసులుబాటు ఉంటుందని, దీంతో నిరుద్యోగులకు ఉపాధి కి అవకాశం దొరుకుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సోనియా శీన, ఇంద్రావతి ఓబులేసు, ఏపీ యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పోసా రాము, వజ్రకరూరు పార్టీ మండల కన్వీనర్ పందికుంట శ్రీకాంత్ వర్మ, పట్టణ కన్వీనర్ సుధాకర్, మైనార్టీ నాయకులు ఖాన్, పట్టణ కార్యదర్శి రవి, లింగన్న, హనుమంతు, వామపక్ష నాయకులు మధు సూధన్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ అమరవీరులకు నివాళులు



**కదిరి టౌన్, మేజర్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణ సాధన కోసం జరిగిన పోరా టంలో అసువులు బాసిన అమరులను స్మరిం చుకుంటూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరు కుంటూ కదిరి వికలాం గుల భవనం నందు ఎమ్మార్పీఎస్, ఎం ఈ ఎఫ్, ఎంఎస్ఎఫ్, బీఎస్పీ ప్రజాసంఘాల నాయకులు కార్యక ర్తలు పాల్గొని నివా ళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎం ఈ ఎఫ్ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు నాగేం ద్రనాథ్ మాదిగ మాట్లా డుతూ ఎస్సీ వర్గీకరణ పై పాలకులు ఇచ్చిన హామీలు నిర్వహించ కుండా ఉన్నటువంటి సందర్భంలో జరిగిన పోరులో వీర మరణం పొందిన అమరు లందరికీ నివాళు లర్పించి వారి యొక్క త్యాగాలను ఏ లక్షసా ధన కోసమైతే అమరు లయ్యారు. ఆ వర్గీకరణ సాధించిన రోజే వాళ్లకు నిజమైన నివాళులని మీ త్యాగం జాతి ఎన్నటికీ మర్చిపోదనిమందకృష్ణ మాదిగ నాయకత్వంలో వర్గీక రణ సాధించుకో ని మీ ఆశయాలు కొనసా గిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఆనంద్ నాగేంద్రనాథ్, నాగప్ప, ఆంజనే యులు, నాగరాజు, విశ్వనాథ్,కోలా బెనర్జీ, వెంకటరమణ,పవన్ కుమార్, నిరంజన్, గంగరాజు,మహేష్,ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్‌కు సన్మానం

**లేపాక్షి మేజర్ న్యూస్ :**-హిందూపురం నియోజకవర్గం లోని రెడ్డి జేఏసీ సంఘం ఆధ్వర్యంలో లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ ని శనివారం నాడు సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా రెడ్డి సంఘం నాయకులు ఆయకు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్చాలను ఇచ్చి ఆయనకు శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా రమానందన్ రెడ్డి సంఘం నాయకు లకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సంగం జేఏసీ జిల్లా గౌరవ అధ్యక్షులు అంజన్ రెడ్డి,రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు సడ్లపల్లి వెంకటేష్ రెడ్డి , లేపాక్షి మండల అధ్యక్షులు బోర్ల అంజనరెడ్డి, హిందూపురం మండల అధ్యక్షులు సుబ్బారెడ్డి, రెడ్డి సంఘం నాయకులు సింగిరెడ్డిపల్లి శ్రీనివాస్ రెడ్డి, నాగేపల్లి వెంకట్రామిరెడ్డి,కోడిపల్లి రాజా రెడ్డి, కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### 'రా కదలిరా' బహిరంగ

# సభను విజయవంతం చేద్దాం



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ నియోజకవర్గం మేకలపల్లి తన స్వగృహం నందు మేజర్ న్యూస్ తో కురుబ కృష్ణమూర్తి టిడిపి సీనియర్ నాయకులు మాట్లాడుతూ ఈ నెల 4వ తేదీన సాయంత్రం మూడు గంటలకు మన జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు కియా కంపెనీకి ఎదురుగా రా కదలిరా బహిరంగ సభ ఉంటుందని, కావున నియోజవర్గం నుండి పెద్ద ఎత్తున తెలుగుదేశం, జనసేనపార్టీ నాయకులు, కార్యకర్తలు విచ్చేసి సభను విజయవంతం చేద్దామని కురుబ కృష్ణమూర్తి కోరారు.

## టిడిపి అభ్యర్థి అమిలినేనిని కలిసిన నాయకులు



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం నియోజకవర్గ పరిధిలో గత శతాబ్దాల కాలంగా కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉన్నదన్నది అందరికీ తెలిసిందే. అయితే ఈ సందర్భంగా కళ్యాణదుర్గం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా అమలినేని సురేంద్రబాబుని ఎంచుకోవడం గర్వానీయమని ఈ సందర్భంగా కళ్యాణదుర్గం మాజీ ఎమ్మెల్యే దివంగత శారదాంబ సోదరుడు ఓబుల రాజు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా గత కొన్ని సంవత్సరాలుగా పేరు నిలబడిందని ఇదే తరుణంలో అదే పేరును మన అమిలినేని సురేంద్రబాబు రాకతో కొత్త పోకడతో పూర్వ వైభవం తెలుగుదేశంకు వస్తుందని ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు ఓబుల్ రాజు పేర్కొన్నారు. అయితే కళ్యాణదుర్గంలో తెలుగుదేశం పార్టీకి అపూర్వమైన అభిమానం పార్టీ శ్రేణులకు ఉందని అది ఎప్పటికీ అలాగే ఉండినప్పటికీ అయితే కొన్ని అనిశ్చిత కారణాలవల్ల పార్టీ ప్రభావం కొంత లోటుపాట్లకు గురైందని అయినా ఇప్పుడు తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం వస్తుందనేది ఇప్పటి రాజకీయ పరిస్థితుల దృష్ట్యా మన ప్రియతమ నాయకుడు అమిలినేని సురేంద్రబాబు రాకతో అది స్పష్టంగా కనబడుతుందని, కళ్యాణదుర్గం నియోజకవర్గ ప్రజలు తెలుగుదేశం పార్టీని ఆశీర్వదించి ఆదరించి గెలిపించాల్సిందిగా ప్రజలను కోరారు.

## పంచాయతీ కార్యదర్శులకు

## బిల్లుల అప్లోడ్ చేయడం గురించి సమీక్ష సమావేశం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం ఎంపిడివో కార్యాలయ లో పంచాయతి కార్యదర్శులతో ఎంపీడీవో సుబ్బరాజు సమీక్ష సమావేశం నిర్వహించారు. 1) ఆరోగ్య శ్రీ కార్డ్స్ పంపిణీ మరియు ఫోటో మిస్సింగ్ క్యాప్చర్ 2) ఎన్పిఐ క్రింద హౌసింగ్ సైట్ రిజిస్ట్రేషన్లు 3) ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం పై తీసుకోవాల్సిన చర్యలు 4) రాబోయే సాధారణ ఎన్నికల్లో వాలంటీర్స్ అందరూ ఎన్నికల కార్యక్రమాలకు దూరంగా ఉండుటకు తగు చర్యలు 5) ఆరోగ్య సురక్ష, ఆడుదాం - ఆంధ్ర బిల్లులను అప్లోడ్ చేయడం 6) గ్రామ పంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్ పై తీసుకోవాల్సిన చర్యలు 7) క్లాప్ మిత్రాల వేతనాలు 8) 15 వ ఆర్థిక సంఘం క్రింద వర్క్ బిల్లులను అప్లోడ్ చేయడం 9) 1/4/2023 నుండి ఇప్పటి వరకు గ్రామ పంచాయతీ రికార్డులను అప్డేట్ చేయటం మరియు తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పంచాయతి కార్యదర్శులు వెంకటేశులు, రవి కుమార్, జగదీష్, శ్రీరాములు, ఉమాదేవి, గోపాల్, రమణమూర్తి, మమత, అశోక్, శమంతక మణి, పాండు, శంకర్, ఉమా శంకర్, ప్రవీణ్ కుమార్, పాల్గొనడం జరిగినది.

## రేపు సుంకులమ్మ విగ్రహ ప్రతిష్టాపన



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బూదగవి గ్రామంలో సుంకులమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన జరగనున్నట్లు ఆలయ నిర్వహణ ప్రతినిధులు బెస్త గోవిందు, బెస్త నాగరాజు, బెస్త ధనుంజయ, బెస్త హనుమంతు తెలిపారు. విగ్రహ ప్రతిష్టాపన ను పురస్కరించుకొని శనివారం వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూల విగ్రహానికి పంచామృతాభిషేకం, పూర్వక ఏకవార రుద్రాభిషేకం, అగ్ని ప్రతిష్టాపన, పూర్వక మహాగణపతి హెూమం, మూల మంత్ర హెూమాలు, మంత్రపుష్పం, మహా మంగళ హారతి, భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం కొనసాగించారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా నేడు ( ఆదివారం ) ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సోమవారం జరగనున్న సుంకులమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపనకు నియోజకవర్గ వ్యాప్తంగా భక్తులు తరలిరావాలని ఆలయ నిర్వాహకులు పిలుపునిచ్చారు. భక్తజనానికి అన్నదాన సేవ జరపనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెస్త చిన్న రామప్ప, బెస్త వెంకటేశులు, బెస్త రామాంజనేయులు, బెస్త రామన్న, బెస్త తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే టికెట్ నూర్ మహమ్మద్‌కు కేటాయించాలి

## - సీఎం వైయస్ జగన్‌కు జిల్లా నూర్ భాషా దూదేకుల సంఘం నాయకుల విజ్ఞప్తి




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే టికెట్ సిట్టింగ్ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డికి ఇవ్వని పక్షంలో వైసిపి పార్టీ తరపున అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే టికెట్ మాజీ మున్సిపల్ చైర్మన్ నూర్ మహమ్మద్ కు కేటాయించాలని నూర్ భాషా దూదేకుల సంఘం జిల్లా అధ్యక్షులు టీ నబి రసూల్ , వర్కింగ్ ప్రెసిడెంట్ డిసి .అల్లిపీర జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి కలందర్, జిల్లా కోశాధికారి డాక్టర్ పి గౌస్ పీరా, గౌరవ అధ్యక్షులు డి మస్తాన్ వలి, పి నిజాం, ఉపాధ్యక్షులు పి రహీం, డి ఆలీబాబా, సంయుక్త కార్యదర్శులు ఎం పి టిసి కె గౌస్, వి బాబా ఫక్రుద్దీన్, ఈసీ మెంబర్ పిహెచ్ కుల్లాయప్ప ఈ. షేక్షావలి నాయకులు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. శనివారం అనంతపురం నగరం లోని జిల్లా దూదేకుల నూర్ భాషా సంక్షేమ సంఘం కార్యాల యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు టీ నబి రసూల్ మాట్లాడారు. రాష్ట్రంలో 20 లక్షల మంది పైచిలుకు నూర్ భాషా దూదేకుల కులస్తులు ఉన్నారని, అలాగే అనంతపురం నియోజకవర్గ వ్యాప్తంగా 70 వేల పైచిలుకు దూదేకుల ముస్లిం మైనా రిటీ ఓటర్లు ఉన్నారన్నారు. కానీ సీఎం జగన్ రాష్ట్రంలో దూదేకుల కులస్తులకు ఒక ఎమ్మెల్యే సీటు కేటాయించకపోవడం చాలా బాధాకరం ఉన్నారు. సీఎం జగన్ పరిశీలన చేసి ఎమ్మెల్యే టికెట్లు కేటాయించాలన్నారు. ముఖ్యంగా అనంతపురం మాజీ మున్సిపల్ చైర్మన్ కే నూర్ మొహమ్మద్ కు అర్బన్ ఎమ్మెల్యే టికెట్ కేటాయిస్తే గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నూర్ భాషా దూదేకుల సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# అక్రమ పదోన్నతులను రద్దు చేయాలి

**- ఎస్కేయూ పరిపాలన భవనం వద్ద విద్యార్థి సంఘాల ధర్నా**




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఎస్కేయూలో అక్రమ పదోన్నతులు రద్దు చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు శనివారం పరిపాలన భవనం వద్ద ధర్నా నిర్వహించారు. విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ యూనివర్సిటీలో జరుగుతున్న అవినీతి అక్రమాలు, యూనివర్సిటీలో ఐదు ఎకరాల భూమిని, యూనివర్సిటీలో అక్రమ ప్రమోషన్లు ఆమోదం తెలపడం కోసం ఈరోజు యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సమావేశంలో ఆమోదం తెలుపుతారని వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించి అనంతరం వినతి పత్రాన్ని ఇవ్వడానికి వెళుతున్న నాయకులను పోలీసులు అడ్డుకున్నారని విమర్శించారు. ఈసీ మీటింగ్ కి పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేసుకొని ఈసీ మీటింగ్ జరపాల్సిన అంత పని ఏముందని విద్యార్థి సంఘాల నాయకులు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షు, ప్రధాన కార్యదర్శి రమణయ్య కుల్లాయిస్వామి ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్ ఏఐఎస్ఎ రాష్ట్ర అధ్యక్షులు వేమన ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన ఈ పదోన్నతిని రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు మంజునాథ్ , ఉమా మహేష్ , నాయకులు వంశీ ,రారాజు, పవన్, ఆనంద్, ప్రసన్న ,అనిల్ ,ఎస్ఎఫ్ఐ నాయకులు భీమేష్, శివ, ఏఐఎస్ఎ నాయకులు రాజు నాయక్, వంశీ ,కృష్ణ ,యమన్న తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సమస్యలపై ఎస్టి కమిషన్, సభ్యులను నిలదీసిన గ్రామస్తులు..



తనకల్లు, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని పోమేనాయక్ తండాలో ఎస్టీ కమిషనర్ సభ్యులు వడిత్యశం కర్ నాయక్, అధికారులు, గిరిజన గ్రామస్తులతో సమావేశం ఏర్పా టు చేశారు. ఈ సమా వేశంలో ఎస్టీ కమిషనర్ సభ్యులు వడిత్య శంకర్ నాయక్ గిరిజన సమస్యల పరిష్కార దిశగా మాట్లాడు తుండగా పోమేనా యక్ తాండకి చెందిన జనార్దన్ నాయక్ గిరిజన సమస్యలు ఇన్ని రోజులకు గుర్తుకు వచ్చాయా అంటూ గతంలో మీరు సమా వేశం ఏర్పాటు చేసినప్పుడు గద్దలబం డతండారోడ్డు, పోమే నాయక్ తాండ రోడ్ల సమస్యలు పరిష్కా రమేది? గిరిజన తండా లకు రోడ్లు విషయమై గిరిజనులపై కేసు పెట్టినప్పుడు ఏమ య్యారు. కులం పేరుతో దూషించిన వ్యక్తిపై ఎస్సీ ఎస్టీ యాక్ట్ కేసు పెట్టకుండా నీరుగా ర్చినప్పుడేమయ్యారు? ఎన్నికల సమీపిస్తున్న సమయంలో ఇప్పుడు గిరిజనుల సమస్యలు గుర్తు కొచ్చాయా? అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో మండల అధికా రులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిని జొగన్న పేట సర్పంచ్

నల్లచెరువు, మేజర్ న్యూస్:
మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు దాసరి శ్రీనాథ్ రెడ్డిని రత్నాలపల్లి యందు తన నివాసంలో కదిరి వైఎస్సార్సీపీ సమన్వ యకర్త మాగ్బుల్ అహ్మద్ కలిశారు. సర్పంచ్ దాసరి శ్రీనాథ్ రెడ్డి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానిం చారు. జోగన్న పేట వైఎస్సార్సిపి కార్యక ర్తలును పరిచయం చేసుకున్నారు. అనంతరం కొద్ది సేపు రాజకీయ పరిస్థితులపై చర్చించారు. ఎమ్మెల్యే అభ్యర్థి విజయం కు కృషి చేస్తామన్నారు. పరిశీలకులు నాగ భూషణ, జట్పిటిసి అనితా విశ్వనాథ్ రెడ్డి,ఏకిల డైరెక్టర్ దశరథ నాయు డు, జిల్లా కార్యదర్శి లక్ష్మి పతి యాదవ్, కల్లి పల్లి శీనవాసులు, సర్పంచులు హైటెక్ రమణా, విష్ణు, అల్లా పల్లీ రామాంజి, మాజీ సర్పంచ్ తిరుపాల్ రెడ్డి, మాజీ ఎంపీటిసి బొమ్మి రెడ్డి నరసింహా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# క్యాడర్ లేని వ్యక్తి సునీల్‌ను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడం ఎంతవరకు సబబు?

## - ప్రశ్నల వర్షం కురిపించిన బూత్ ఇంచార్జీలు

మడకశిర మేజర్ న్యూస్ : నియోజకవర్గం వ్యాప్తంగా ఏమాత్రం పార్టీ క్యాడర్ లేనటువంటి వ్యక్తి నా మీరు మడకశిర క్యాండెట్ గా ప్రకటించడం ఎంతవరకు సబబు పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుపై నియోజకవర్గంలో పరిధిలో వుంటున్న వందలాది బూత్ ఇంచార్జీలు ప్రశ్నలు సంధించా రు. శనివారం పట్టణంలోని బాలాజీ నగర్‌లో ఉంటున్న పార్టీ కార్యాలయం వద్ద అభ్యర్థిత్వాన్ని మార్చి ఇతర కొత్త వ్యక్తికి ఇవ్వాలని కోరుతు నిరశసన తెలుపుతు జై చంద్రబాబు, జై జి టి ఎస్ నినాదాలతో హెూరెత్తిం చారు. ఎన్నికల్లో భాగంగా మీరు మేనిఫెస్టోలో చెప్పిన విధంగాబాబు ఘూరిటి భవిషత్ గ్యారెంటి మాట దేవుడెరుగు పార్టీలో కష్టపడ్డ శ్రేణులకే భవిషత్ కు దిక్కు లేదు ఇక ప్రజలకు భవిషత్ కు గ్యారెంటి ఎక్కడని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. గడచిన ఐదు సంవత్సరాలుగా పార్టీకి, పార్టీ అనుబంధ సంఘాలకు, కార్యకర్తలకు దూరంగా ఉంటూ పాలక ,ప్రతిపక్ష నేతలతో సఖ్యతగాఉంటూ వచ్చిన మాజీ ఎమ్మెల్యే ఈ రన్న వచ్చిన నేత తనయుడు సునిల్ పేరును ప్రకటించే సమయంలో నియోజక వర్గం లోని పార్టీ శ్రేణుల అభిప్రాయ సేకరణ చేయకుండానే పార్టీ అధ్యక్షుడు బాబు వ్యక్తిగత సర్వే చేయించుకొని ఏ మాత్రం వ్యతిగత క్యాడర్ లేని యువకుడిని క్యాండెట్ గా ప్రకటించడం తమ మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసాయని ఆరోపించారు. క్యాండెట్ ను మార్పు చేసే విషయంలో అధినేత పునరా లో చించాలని లేనిపక్షంలో ప్రస్తుత అభ్యర్థి గెలుపుకు తాము సహకరించబోమని కేవలం ఇంటికి పరిమితమై పోతామని పేర్కొన్నారు. అభ్యర్థిని మార్చని పక్షంలో పార్టీ పదవులకు తాము 25 మంది రాజీనామా చేయడా నికి వెనకాడ బొమని తెగేసి తేల్చి చెప్పారు.

# టూ టౌన్ సిఐపై డీఐజీకి దళిత సంఘాలు ఫిర్యాదు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఎమ్మార్పీఎస్ నాయకులు చెన్నకేశవుల పై దృశ్య ప్రవర్తించిన టూ టౌన్ సీఐ క్రాంతి కుమార్ పై చర్యలు తీసుకోవాలని డిఐజి అమ్మిరెడ్డికి దళిత సంఘాల నాయకులు శనివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ నాయకుడు పూజారి చెన్నకేశవులు ఒక ఆసుపత్రి యాజమాన్యం తనకి చేసిన అన్యాయం పై ఎస్పీకి ఫిర్యాదు చేస్తే, ఆయన టూ టౌన్ సిఐ కి చెప్పారని, అయితే సిఐ క్రాంతి కుమార్ ఇరువైపు వాదనలు ఇవ్వకుండా కేవలం ఆసుపత్రి యాజమాన్యం చెప్పిన విధంగా చెన్నకేశవులను పోలీస్ స్టేషన్కు పిలిపించి బే షరతుగా ఆసుపత్రి యాజమాన్యంపై కేసు వెనక్కు తీసుకోవాలని , లేకుంటే మీ అంటూ చూస్తానని తీవ్ర, పదజాలంతో దూషించారని విమర్శించారు. తక్షణమే సిఐ క్రాంతి కుమార్ పై చర్యలు తీసుకొని డిఐజి ను వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఏపీ నారాయణస్వామి, మాజీ ఎస్సీ ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ నెంబర్ బాల పెద్దన్న ,బడిగి రాజు తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.